KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక



జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 347 పేజిలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 22 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


# కార్యకర్తల బాధ్యత నాదే.. ఇకపై నేరుగా కలుస్తా..

- తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని మంత్రి నారా లోకేష్ అన్నారు.
- ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి నిర్ణయం తీసుకున్నారు.
- వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



2లో

# భారత్-పాకిస్తాన్ సీజ్‌ఫైర్



2లో..

- 'ఉగ్రవాదులను చంపడం కంటే పాకిస్తాన్‌లో ఉన్న దాని భావజాలాన్ని నిర్మూలించడం చాలా ముఖ్యం.
- ఉద్రిక్తతల సమయంలో, ఆ తర్వాతా ఇరు దేశాలు మధ్య అనేక వాదనలు, ఆరోపణలు,
- భారత్ జరిపిన దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు'

భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆ తర్వాత కాల్పుల విరమణ జరిగి పది రోజులైంది. ఏప్రిల్ 22న పహల్గాం లో పర్యటకులపై జరిగిన దాడిలో 26 మంది చనిపోయారు. ఈ దాడి జరిగి 15 రోజులైన తర్వాత, సరిహద్దు, నియంత్రణ రేఖ వెంబడి ఉన్న తొమ్మిది ప్రాంతాలపై భారత్ ) సైనిక దాడులు చేపట్టింది. ఈ ప్రాంతాలను 'ఉగ్రవాద స్థావరాలు'గా భారత్ చెబుతోంది. ఈ పరిణామం తర్వాత సరిహద్దుల్లో పాకిస్తాన్ షెల్లింగ్, డ్రోన్ దాడులు చేపట్టింది. ఈ ఉద్రిక్తతల సమయంలో, ఆ తర్వాతా ఇరు దేశాలు మధ్య అనేక వాదనలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి. ఈ వాదనల్లో కొన్ని మాత్రమే ధ్రువీకరణ కాగా, మిగిలిన చాలా వాటికి ఇప్పటివరకు ఎలాంటి ఆధారం లేదు. ఈ మొత్తం ఘటన తర్వాత


# హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం..

2లో

- హైదరాబాద్‌లో భారీ వర్షం పడుతోంది.
- వాన దంచికొడుతుండటంతో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి.
- దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- భారీ వర్షం కురుస్తోండటంతో ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.

హైదరాబాద్: భాగ్యనగరంలో పలు ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. చాలాచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ ఉండగా వాతావరణం ఒక్కసారిగా మారి భారీ వర్షం పడుతోంది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలతో పాటు రహదారులు జలమయమవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాతబస్తీతో పాటు శివారు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుండటంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది. నగరంలోని మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, కొత్తపేట, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, మారేడుపల్లి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్,

## ఏపీకి కుంకీ ఏనుగులు అప్పగించిన కర్ణాటక ప్రభుత్వం



2

- ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామాల్లోకి ఏనుగులు దూసుకు వచ్చి..
- పంటలను నాశనం చేస్తున్నాయి. అలాగే జనాలపై దాడి చేస్తున్నాయి.
- దీంతో గ్రామాల్లోని ప్రజలు ఊరు వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి పోతున్నారు.
- అటవీ భూమిని ఆక్రమించడం వల్ల ఏనుగులే జనవాసాల్లోకి వస్తున్నాయో

బెంగళూరు, మే 21: ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ఏరియాల్లో ఏనుగుల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు శ్రీకాకుళం, సాలూరు ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉందన్నారు. అటవీ భూమిని ఆక్రమించడం వల్ల ఏనుగులే జనవాసాల్లోకి వస్తున్నాయో లేక ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు.

# ఛత్తీస్‌గఢ్ లో భారీ ఎన్‌కౌంటర్


- మన భద్రతా దళాలు 27 మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి,
- 28 మంది మావోయిస్టులు మరణించినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి.
- ఎంటెక్? చదువుతూ ఉద్యమానికి ఆకర్షితుడై దళంలోకి
- మావోయిస్టులకు మధ్య భారీగా ఎదురు కాల్పులు
- నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు



మిగతాది 2లో

ఛత్తీస్?గఢ్?లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నారాయణపుర్ జిల్లాలోని అబూజ్ మడ్‌లో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మృతి చెందారు. పలువురు మావోయిస్టులకు గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. బసవరాజు ఉన్నారన్న సమాచారంతో మాఢ్ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టినట్టు తెలుస్తోంది. నంబాల కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉందని

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్, 27 మంది మావోయిస్టుల మృతి



2

- మావోయిస్టు అగ్రనేత బసవరాజు హతమైనట్లు అమిత్ షా వెల్లడి
- భద్రతా బలగాల విజయంపై ప్రధాని మోదీ ప్రశంసలు
- మావోయిజం నిర్మూలనకు కట్టుబడి ఉన్నామన్న కేంద్ర ప్రభుత్వం
- 2026 మార్చి 31 నాటికి నక్సలిజం అంతం చేస్తామన్న అమిత్ షా

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన భీకర ఎదురుకాల్పుల ఘటనలో 27 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. భద్రతా బలగాల సాహసోపేతంగా వ్యవహరించాయంటూ కొనియాడారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు (70) కూడా మరణించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఇది నక్సలిజం నిర్మూలనలో ఒక మైలురాయి వంటి విజయమని ఆయన అభివర్ణించారు. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు మోదీ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని అమిత్ షా తన పోస్టులో పేర్కొన్నారు.

## దివాలా అయ్యింది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కాదు.. రేవంత్ రెడ్డి ఆలోచనలు..



2


## కిషన్ రెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



2

# రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమే

- రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు.
- గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు .
- భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని,
- తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు.
- "సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు.



మిగతాది 2లో

హైదరాబాద్ : భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్? గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు . రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు.

### గాంధీ కుటుంబం త్యాగాలను తిరస్కరించలేరు..

రాజీవ్?గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్? అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో కేసీఆర్ కు నోటీసులు



- ప్రజా సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే నోటీసులని కేటీఆర్ విమర్శ
- కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కై నాటకాలాడుతున్నాయని ధ్వజం
- బీజేపీ పార్టీలు కలిసి ఆడుతున్న రాజకీయ నాటకమని సంచలన ఆరోపణలు చేశారు.

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ

# సంపాదకీయం

## సమతా భావం సాకారమయ్యేదెన్నడు

'మీరు షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తి అయినందుకు మిమ్మల్ని గౌరవించడం లేదు. మీరు దళితుడైనందువల్ల ఈ పదవి మీకు లభించలేదు. ప్రజాజీవనంలో ఎంతో అనుభవమున్న మీకున్న ప్రతిభ వల్లే మీకీ పదవి వచ్చింది' అని 1998లో తొలి దళిత స్పీకర్ అయిన జీఎంసి బాలయోగిని అభినందిస్తూ రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకుడు రామకృష్ణ సూర్యభాను గవాయి లోక్‌సభలో చేసిన ప్రసంగం చరిత్రలో నిలిచిపోదగ్గది. గత వారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన కుమారుడు జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పదవికి పూర్తి అర్హుడు. తండ్రి వారసత్వంలో బౌద్ధమతస్తుడిగా కొనసాగుతున్న జస్టిస్ గవాయి జస్టిస్ కెజి బాలకృష్ణన్ తర్వాత 18 సంవత్సరాలకు సీజేఐ అయిన రెండో దళితుడు. తనకు అర్హతలు ఉన్నప్పటికీ దళితుడినైనందువల్లే ఈ పదవి దక్కిందని జస్టిస్ బిఆర్ గవాయి 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపికైనప్పుడు అంగీకరించారంటే దేశంలో దళితులకు ప్రతి 10 ఏళ్లకో, 15 ఏళ్లకో ఏదో ఒక ఉన్నత పదవి ఇచ్చి కన్నీరు తుడవడం మన దేశంలో సాధారణమయిందని అర్థం చేసుకోవచ్చు. 'భారతదేశంలో ఒక వ్యక్తికి ఒక ఓటు మాత్రమే కాదు, ఒకే విలువ ఉండాలి' అని బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన వ్యాఖ్యలు ఎప్పటికైనా నిజం అవుతాయని ఆర్‌ఎస్ గవాయి కలలు కన్నారు. కాని ఈ మాటలు ఇప్పట్లో నిజమయ్యే అవకాశాలు లేవని ఆయన కుమారుడు జస్టిస్ గవాయికి ఆదివారం నాడు మహారాష్ట్ర బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం జరిగిన తీరును బట్టి అర్థమైంది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ముంబై పోలీసు కమిషనర్ వంటి ఉన్నతాధికారులే హాజరు కాలేదు. 'మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి సీజేఐ వంటి ఉన్నత పదవికి ఎంపికైన తర్వాత రాష్ట్రానికి తొలిసారి వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం వారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలి. నేను నాకు లభించాల్సిన గౌరవం గురించి మాట్లాడడం లేదు. ఒక రాజ్యాంగ వ్యవస్థ మరో రాజ్యాంగ వ్యవస్థకు ఇవ్వాల్సిన గౌరవం గురించి మాట్లాడుతున్నాను' అని ఆయన స్పష్టంగా చెప్పాల్సి రావడం విషాదకరం. ఇదే మహారాష్ట్రకు చెందిన జస్టిస్ డివై చంద్రచూడ్ సీజేఐ అయిన తర్వాత స్వరాష్ట్రానికి వెళ్లినప్పుడు ఇదే విధంగా ప్రోటోకాల్ ఉల్లంఘన ఎందుకు జరగలేదు? అత్యంత సంక్లిష్టమైన సమయంలో సీజేగా బాధ్యతలు చేపడుతున్న జస్టిస్ గవాయి కేవలం ఆరు నెలలే ఈ పదవిలో ఉంటున్నప్పటికీ తనదైన ముద్ర వేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అనుసరిస్తున్న వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. అంబేద్కర్ అనుయాయుడుగా ఆయనతో పాటు బౌద్ధ మతాన్ని స్వీకరించిన ఆర్ఎస్ గవాయి కుమారుడైన జస్టిస్ గవాయిపై రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ఉన్నది. ఆయన ఇచ్చే ప్రతి తీర్పును విమర్శకులు ఈ దృష్టితో చూసే అవకాశాలున్నాయి. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించిన బెంచ్‌లో ఉన్న జస్టిస్ గవాయి ఎస్సీ ఎస్టీ వర్గీకరణను కూడా సమర్థించారు. మానవహక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాడ్‌కు బెయిల్ ఇచ్చినా, మోదీపై చేసిన వ్యాఖ్యల ఆధారంగా రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడం సరైంది కాదని చెప్పినా, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ ప్రసాదించినా, నేరస్తుల ఇళ్లను వారు నేరాలు చేశారన్న కారణంగా కూలగొట్టడం 'రూల్ ఆఫ్ లా' కు వ్యతిరేకమని ప్రకటించినా జస్టిస్ గవాయి తనదైన ప్రజాస్వామిక వైఖరిని ఇప్పటికే తన తీర్పుల ద్వారా స్పష్టం చేశారు. దేశంలో ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత పదవులు నిర్వహించడం అంత సులభం కాదు. ఉన్నత పదవుల్లో ఉన్న వారిని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడం కోసం రకరకాల శక్తులు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఈ క్రమంలో గత పది సంవత్సరాల్లో జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు ఆయనకు ముందున్నవారిలో కొందరు సీజేలు కూడా వివాదాస్పదులయ్యారు. అయినా రాజకీయ నాయకులతో పోలిస్తే న్యాయవ్యవస్థలో వివాదాస్పదులైన వారి సంఖ్య తక్కువే. అత్యంత క్లిష్టమైన సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి అయిన తెలుగు వాడు జస్టిస్ రమణ తన పదవిని కత్తిమీద సాములా నిర్వహించినా ఆయనకు లభించినంత ప్రచారం, ఆదరణ మరే సీజేఐకి లభించలేదు. జస్టిస్ రమణకు ఉన్న జనాదరణ చూసిన తర్వాత అంతటి ఆదరణ తనకు లభిస్తుందా అన్న అనుమానం తనకు కలుగుతోందని ఆయన తర్వాత సీజేఐ అయిన జస్టిస్ లలిత్... జస్టిస్ రమణ వీడ్కోలు సందర్భంగా అన్నారు. ఇటీవల జస్టిస్ రమణ పుస్తకం 'నారేటివ్స్ ఆఫ్ బెంచ్ ఎ జడ్జి స్పీక్స్' అన్న పుస్తకాన్ని జస్టిస్ బిఆర్ గవాయి ఆవిష్కరించినప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులే కాదు, దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో జస్టిస్ రమణ తన ఆదరణను ఏ మాత్రం కోల్పోలేదని అర్థమవుతోంది. న్యాయమూర్తులు ప్రజలకు దూరంగా ఒంటరిగా జీవించకూడదని, న్యాయవ్యవస్థ సామాన్యులకు అందుబాటులో ఉండాలని జస్టిస్ రమణ ఆశించారని, ఒకరకంగా జస్టిస్ రమణ 'ప్రజల న్యాయమూర్తి' అని జస్టిస్ బిఆర్ గవాయి ప్రశంసించారు. తాను, జస్టిస్ రమణ ఇద్దరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చామని, కుటుంబంలో ఎవరూ న్యాయవాది కాకపోయినా తాము న్యాయవాద వృత్తి చేపట్టి అంచెలంచెలుగా పైకి ఎదిగామని ఆయన చెప్పారు.

# అఖిలపక్షం వేళ అనైక్యత!



దేశం కోసం సమష్టిగా కదలాల్సిన సందర్భాల్లో సైతం కలవలేనంతగా అధికార విపక్షాలు ఎడ మొహం పెడమొహంగా మారాయి. పెహల్‌గామ్‌లో గత నెల 22న ఉగ్రవాదులు సాగించిన మారణ కాండ మొదలు మన ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, ఈ నెల 10న కాల్పుల విరమణ, పాకిస్తాన్ దురాలోచనలూ వగైరా ప్రపంచానికి తెలియజెప్పేందుకు అధికార, విపక్ష ఎంపీలతో ఏర్పాటు చేసిన ఏడు అఖిలపక్ష బృందాల కూర్పు ప్రక్రియ వివాదాస్పదంగా మారటం దీన్ని చాటుతోంది. మన దేశంనుంచి సమష్టి స్వరం వినబడితే దాని ప్రభావం వేరుగా వుంటుంది. పాకిస్తాన్ సైతం ఇదే తరహాలో అఖిలపక్ష ప్రతినిధి బృందాలను పంపటానికి సన్నాహాలు చేసుకుంటున్నది. కనీసం ఇందుకోసమైనా విభేదాలు పక్కనబెట్టి ఒక్కటై నిలబడదామన్న స్పృహ అటూ ఇటూ కరువవుతోంది. ఏ దేశంలోనూ ఇలా వుండదు. అమెరికాలో ప్రపంచ వాణిజ్య కేంద్రం (డబ్ల్యూటీసీ)పై ఉగ్రదాడి మొదలు ఇందుకు ఎన్నయినా ఉదాహరణలివ్వొచ్చు. 'ఉగ్రవాదంపై యుద్ధం' పేరుతో అమెరికా అఫ్గాన్‌ను వల్లకాడు చేసింది. చివరకు ఒరిగిందేమీ లేదు. అఫ్గాన్‌నుంచి అవమానకరంగా నిష్క్రమించాల్సి వచ్చింది. అయినా అక్కడి విపక్షం మౌనంగా ఉండిపోయింది. కానీ ఇక్కడలా కాదు. యూపీఏ హయాంలో ముంబైపై ఉగ్రదాడి, దానికి వెనకాముందూ జరిగిన అనేకానేక ఉదంతాల్లో మన దేశంలో అధికార పక్షంపై విపక్షం విరుచుకుపడటం, యక్షప్రశ్నలు వేసి ఇరుకున పడేసే ప్రయత్నం చేయటం రివాజుగా మారింది. యూపీఏ హయాంలో బీజేపీ విపక్షంలోవుండి ఏం చేసేదో, ఇప్పుడు కాంగ్రెస్ సైతం ఆ పనే చేస్తోంది. పుల్వామా ఉగ్రదాడి సమయంలో మరీ దారుణం. జవాన్ల త్యాగాలూ, వారు దెబ్బకు దెబ్బ తీసిన వైనమూ 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో చర్చనీయాంశంగా మారటం ఆశ్చర్యపరిచింది. ఈ ఉదంతాలను బీజేపీ తనకను కూలంగా మలుచుకునే ప్రయత్నం చేయగా, ప్రభుత్వ వైఫల్యంపై విపక్షం చాటింపు వేసింది. అయితే మన దేశంలోనూ ఒకప్పుడు అధికార, విపక్షాలు కలిసికట్టుగా పనిచేసిన ఉదంతాలు లేకపోలేదు. ఇందుకోసం ఎన్నడో 1971 నాటి భారత్%-%పాక్ యుద్ధం వరకూ పోనవసరం లేదు. 1994లో కశ్మీర్‌పై భారత్ వైఖరిని వివరించటానికి నాటి ప్రధాని పీవీ నరసింహారావు రూపొందించిన అఖిలపక్ష బృందానికి నేతృత్వం వహించింది అప్పటి విపక్ష నేత అటల్ బిహారీ వాజపేయి! పాతికేళ్ల క్రితం కార్గిల్ యుద్ధ సమయంలో నాటి బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమూ, కాంగ్రెస్‌తోసహా విపక్షాలూ దేశభద్రత కోసం కలిసికట్టుగా పనిచేశాయి. కానీ ఇప్పుడెందుకు పరస్పరం తప్పులు వెదుక్కొనే తాపత్రయాన్ని ప్రదర్శిస్తున్నట్టు? దేశంలో తక్షణం వచ్చే ఎన్నికలేమీ లేవు. అయినా పెహల్‌గామ్‌ను రాజకీయంగా వినియోగించుకోవటానికి అటూ ఇటూ పోటీపడుతున్నారు. త్రివిధ దళాల అధికార ప్రతినిధులు చెప్పేవరకూ ఆగకుండా ఇష్టానుసారం ఉన్నవీ లేనివీ ప్రచారం చేసి, విపక్షాలను పాకిస్తాన్ అనుకూలురుగా, దేశద్రోహులుగా చూపటానికి బీజేపీ శ్రేణులూ, సాను భూతిపరులూ చేయని ప్రయత్నం లేదు. తొలి ప్రధాని నెహ్రూ ఉదారంగా పాకిస్తాన్‌కు నదీజలాలు, భారీయెత్తున సొమ్ము కట్టబెట్టారని బీజేపీ నేతలు ఇంకా ఆరోపణలు గుప్పిస్తూనే వున్నారు. ఒకపక్క అఖిలపక్షాన్ని పంపుతూ మాట్లాడాల్సిన మాటలేనా ఇవి? వీటిని ఎలా ఎదుర్కొనాలో తెలియక ఇష్టానుసారం మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చులకనవుతున్నారు. యుద్ధ విమానాలు ఎన్ని కూలాయి... మనవైపు జరిగిన నష్టమెంత అంటూ రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. ఇవి అడగకూడని ప్రశ్నలేమీ కాదు... కానీ అందుకు తగిన వేదికను ఎంచుకోవాలని కూడా ఆయనకు తోచదు. ఇంతకూ అఖిలపక్ష బృందాల కూర్పుపై ఇంత వివాదం ఎందుకొచ్చినట్టు? విపక్షాలను విశ్వా సంలోకి తీసుకుని, వారు పంపిన పేర్లనుంచి ఎంపికచేసే కనీస మర్యాద అధికార పక్షం పాటించివుంటే సమస్య తలెత్తేది కాదు. విపక్షానికి ఆలోచించే శక్తిసామర్థ్యాలు లేవన్నట్టు సర్కారు ప్రవర్తించింది. కాంగ్రెస్ పార్టీ నలుగురు సభ్యుల పేర్లు పంపితే వారిలో ఒక్కరినే ఎంపిక చేసింది. పోనీ సర్కారు ఎంచుకున్నది కూడా సమర్థుల్నే కదా అనే సర్దుబాటు ధోరణి కాంగ్రెస్‌కు లేదు. అసలు ఆ పార్టీ నుంచి వెళ్లిన జాబితాలో సల్మాన్ ఖుర్షీద్, శశిథరూర్, మనీష్ తివారీ తదితరుల పేర్లు ఎందుకు లేకుండా పోయినట్టు? సీనియర్ నేత ఖుర్షీద్‌ను ఎంపిక చేసిన ప్రభుత్వం తీరా ఆయన సీనియారి టీని కాదని జేడీ(యూ) నేత సంజయ్ ఝాకు సారథ్య బాధ్యతలు ఎందుకిచ్చినట్టు? సమష్టి స్వరం వినబడాల్సిన ఈ సమయంలో ఇన్ని లుకలుకలుండటం మంచిదేనా? ఇంత రాద్ధాంతం చేసిన కాంగ్రెస్ చివరకు ఈ వివాదాన్ని పొడిగించదల్చుకోలేదని చేతులెత్తేసింది. కానీ ఎప్పుడూ వీరంగం వేసే అలవాటున్న తృణమూల్ మాత్రం ప్రభుత్వం ఎంపిక చేసిన సభ్యుణ్ణి తప్పుకోమని చెప్పింది. దాంతో ప్రభుత్వం తగ్గి ఆ పార్టీ అధినేత మమతా బెనర్జీ సూచించిన నేతకు స్థానం కల్పించింది. అఖిలపక్షం పంపటంలోని ఉద్దేశమే సమష్టితత్వాన్ని, ఈ దేశ సంకల్పాన్ని, పాకిస్తాన్ కుయుక్తులను చాటడానికైనప్పుడు సభ్యుల ఎంపిక వివాదాస్పదం కాకుండా ప్రభుత్వం చూడాల్సింది. ఈమధ్య ఆపరేషన్ సిందూర్ మొదలుకొని పార్టీ వైఖరికి భిన్నంగా పలు ప్రకటనలిస్తూ సంచలనం సృష్టిస్తున్న శశిథరూర్‌ను కాంగ్రెస్ ఎంపిక చేయకపోవటాన్ని అర్థం చేసుకోవచ్చు. కానీ ఆయన్ను ఏరికోరి ఎంపిక చేయటం కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టడానికేనన్న విషయంలో ఎవరికీ సందేహం అక్కర్లేదు. ఏదేమైనా ఇలాంటి సంక్షోభ సమయాల్లో అవసరమైన సంయమనం, హుందాతనం ఇరువైపులా కనబడకపోవటం దురదృష్టకరం

# విశ్వ వేదికలపై తెలంగాణ తేజం



రాజకీయ నాయకులపై విశ్వాసం కలిగేది వారికి ఉన్న పదవితో కాదు, వాళ్లు చేసే పనులతో. ముమ్మాటికీ ఇదే నిజమని నిరూపిస్తున్నారు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్). గత కొన్నేండ్లుగా అంతర్జాతీయంగా ఆయనకు లభిస్తున్న గౌరవమే అందుకు తార్కాణం. ప్రపంచస్థాయి వేదికల నుంచి కేటీఆర్‌కు వరుసగా ఆహ్వానాలు అందుతున్నాయి. గ్లోబల్ ఫోరమ్‌లకు ఆహ్వానితుడిగా ఆయన ఎంపికవుతున్నారు. తద్వారా తెలంగాణ అభివృద్ధి నమూనాను ప్రపంచం ముందుంచే అవకాశాన్ని ఆయన తరచూ పొందుతున్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగంలో ప్రపంచహబ్‌గా తీర్చిదిద్దారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమెరికా, యూరప్, మధ్యప్రాచ్య దేశాలు, ఆసియా పర్యటనల ద్వారా కేటీఆర్ విదేశీ పెట్టుబడులను ఆకర్షించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ కంపెనీలకు నూతన గమ్యంగా మార్చారు. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) వంటి అంతర్జాతీయ సదసుల్లో పాల్గొనడం ద్వారా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. అంతేకాదు, తద్వారా దేశానికీ పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారు. అయితే, తాజాగా కేటీఆర్ మరో అంతర్జాతీయ ఆహ్వానాన్ని అందుకోవడం ముదావహం. లండన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ప్రముఖ 'ఆటోమొబైల్-ఇంజినీరింగ్ సర్వీసెస్ సంస్థ ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్' యూకేలోని వార్విక్ టెక్నాలజీ పార్క్‌లో ఏర్పాటుచేసిన తమ నూతన కేంద్రాన్ని ప్రారంభించవలందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ఈ నెల 30వ తేదీన ఆయన ఈ కేంద్రాన్ని ప్రారంభించనున్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఏర్పాటుచేసిన ప్రముఖ కంపెనీ కేంద్రాన్ని కేటీఆర్ ప్రారంభించనుండటం తెలంగాణకు గర్వకారణం. తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ, ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్‌లో అగ్రగామిగా తీర్చిదిద్దిన కేటీఆర్ నాయకత్వాన్ని గుర్తించిన పీడీఎస్ఎల్ తమ ఇన్నోవేషన్ కేంద్రాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించుకోవడం గర్వకారణంగా భావిస్తున్నది. ఇదిలా ఉంటే, తెలంగాణకు చెందిన వ్యక్తికి ఈ గౌరవం దక్కడం రాష్ట్రానికి గర్వకారణం అని తెలంగాణవాదులు భావిస్తున్నారు. కేటీఆర్‌కు ఇటీవల మరో అంతర్జాతీయ గౌరవం లభించింది. ఇంగ్లండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో జూన్ 20, 21 తేదీల్లో నిర్వహించనున్న 'ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్-2025' సదస్సుకు ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ ఫోరమ్ యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతిపెద్ద వేదికగా గుర్తింపు పొందింది. కేటీఆర్ అనుభవాలు, ఆలోచనలు ఈ సదస్సులో పాల్గొనేవారికి ప్రేరణగా నిలుస్తాయని ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ సేఠి చెప్పడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికలతో తెలంగాణలో రాజకీయ పరిస్థితులు మారాయి. తెలంగాణలో నాయకత్వం మారింది. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఐటీ, పారిశ్రామికరంగాల్లో కేటీఆర్ చేసిన అవిరళ కృషికి గాను ఇప్పటికీ అంతర్జాతీయంగా ఆయనకు ఆహ్వానాలు అందుతున్నాయి. ఇది ఆయన ప్రతిభకు, దూరదృష్టికి దక్కిన గౌరవంగానే భావించాలి. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నది. ఐటీ, పరిశ్రమల శాఖలకు మంత్రులుఉన్నారు. అయినా వారిని కాదని, విదేశీ పారిశ్రామిక దిగ్గజాలు, పలు సంస్థలు కేటీఆర్‌ను విశ్వసించడం ఆయన పనితనానికి, నిజాయితీకి, నిబద్ధతకు నిదర్శనం. ఇలాంటి ఆహ్వానాలు అధికారంలో ఉన్నప్పుడు అందుకోవడం సర్వసాధారణమే. కానీ, అధికారంలో లేకున్నా ఆయా సంస్థలు కేటీఆర్ వాక్చాతుర్యాన్ని ప్రపంచ వేదికలపై వినాలనుకోవడం కేటీఆర్ ప్రతిభను తెలియజేస్తున్నది. ప్రపంచ ఆర్థిక వేదిక, ఇతర గ్లోబల్ ఇండస్ట్రీ కార్యక్రమాలకు కేటీఆర్‌కు ఆహ్వానాలు రావడం%ॉ% తెలంగాణలో చేపట్టిన అభివృద్ధి చర్యలు ఇంకా గ్లోబల్ వ్యాపారవర్గాల్లో ప్రేరణగా నిలుస్తున్నాయని చెప్పేందుకు ఉదాహరణలుగా మనం చెప్పవచ్చు. ఇటీవల జెనీవా, లండన్, సింగపూర్ వంటి నగరాల్లో నిర్వహించిన పారిశ్రామిక సదస్సుల్లో కేటీఆర్ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు. ఆయా దేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపారు. తెలంగాణ నమూనా గురించి ఆయా వేదికలపై కేటీఆర్ ప్రస్తావించారు. తెలంగాణలో ఆయన చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రపంచస్థాయి పారిశ్రామిక పార్కుల అభివృద్ధిపై ఉన్న దృష్టిని విదేశీ పరిశ్రమలు గుర్తించాయి. అందుకే యూకేలోని ఈ ప్రఖ్యాత కంపెనీ తమ తాజా సంస్థ ప్రారంభోత్సవానికి కేటీఆర్‌ను ఆహ్వానించిందని చెప్పవచ్చు. అంతేకాదు, 2022 లోనూ స్విట్జర్లాండ్ డబ్ల్యూఈఎఫ్ సదస్సులో తెలంగాణ ప్రతినిధిగా కేటీఆర్ హాజరయ్యారు. ఆ వేదికగా కేటీఆర్ ప్రసంగంపై అంతర్జాతీయ మీడియా స్పందించింది. దీంతో వివిధ కంపెనీల ప్రతినిధులతో వాణిజ్య సంబంధాలు ఏర్పడ్డాయి. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ఒక నాయకునిలో ఉన్న గ్లోబల్ విజన్‌ను బయటపెట్టాయి. కేటీఆర్‌ను ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, అభివృద్ధి కాముకుడిగా యావత్ ప్రపంచం చూస్తున్నది. అందుకే ఇలాంటి సదస్సులు కేటీఆర్‌ను ప్రత్యేకంగా చూస్తున్నాయి. తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ పాత్ర ఈ ఆహ్వానాల ద్వారా మరింత దృఢమవుతున్నదనడంలో సందేహం లేదు. సాధారణంగా అధికారం కోల్పోయిన తర్వాత చాలామంది నాయకులు కనుమరుగవుతారు. కానీ, కేటీఆర్ మాత్రం అలాంటి నాయకులతో జతకలవడం లేదు. కేటీఆర్ నాయకత్వాన్ని యావత్ ప్రపంచం గుర్తిస్తున్నదనడానికి, కేటీఆర్ తెలంగాణ భవిష్యత్తు నాయకుడు అనడానికి ఇది నిదర్శనం. రాజకీయ పరిభాషలో 'అధికారమే శక్తి' అని చాలామంది భావిస్తారు. కానీ, అది అబద్ధమని, అధికారం లేకపోయినా విశ్వవేదికల విశ్వాసాన్ని చూరగొనవచ్చునని కేటీఆర్ నిరూపిస్తున్నారు.

# అడుసు తొక్కనేల.. కాలు కడుగనేల?



తొక్కడం ఎందుకు.. కడిగే ప్రయత్నం చేయడం దేనికి? తొక్కిన తర్వాత అంటకుండా ఉంటుందా.. కడిగినా మరకలు కనిపించకుండా పోతాయా? తొక్కేముందే ఆలోచించాలి.. తొక్కిఅడుసు తొక్కనేల.. కాలు కడుగనేల? న తర్వాత ఆలోచించాల్సిన అవసరం ఏ మాత్రం అక్కర్లే. కీర్తికిమరకలంటిస్తానంటే అపకీర్తి మూటగట్టుకోవాల్సిన పరిస్థితే. అపకీర్తిని అపరకీర్తిగా భావిస్తానంటే చరిత్రహీనమే. అతిథిదేవో భవఅన్న ఆదర్శ జీవనం నాది. తల్లిదండ్రుల తర్వాత అంతటి గౌరవం అతడికి. అలాంటివారికి మర్యాద చేస్తే తప్పుబట్టే అవకాశమే లేదు. కానీ, తలవంచే మాదిరి మర్యాదను అప్పగిస్తానంటేనే తప్పక తప్పుబట్టాల్సిందే. తరాల ముందు వంచుకు నిలబడాల్సిందే. విమర్శకు సహనం ఉంటుంది.. పొగడ్తకు హద్దుంటుంది. శృతిమించనంత వరకు ఏదైనా ఇంపే.. పరిధులు దాటితే ముమ్మాటికీ కంపే. చేసింది తప్పని ఎవరూ తేల్చాల్సిన అవసరం లేదు. చెప్పాల్సిన అవసరం అంతకన్నా లేదు. జరిగిన దానిని దిద్దుకునే యత్నం చేస్తే సర్లే అనుకుంటారు గానీ, పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టుగా చేసిందే చట్టం.. నడిచిందే మార్గం అన్నట్టుగా వ్యవహరిస్తే కీర్తి మూటగట్టుకోవడం ఏమో గానీ, అపకీర్తిని మోయాల్సిన అవశ్యం ఏర్పడుతుంది. చెంబివ్వడం వేరు, చెంబులో నీళ్లు నింపి అందివ్వడం వేరు. నీళ్లను చెంబుతో ఒలకబోస్తూ తడపడం ఇంకా వేరు. సాక్షిభూతాలుగా దృశ్యాలు కనిపిస్తున్నా దబాయింపులకు దిగడం దౌర్భాగ్యంగానే పరిగణించాల్సిందే. నీళ్లిస్తే తప్పనే సమాజమే కాదిది. తుడిచేందుకు తువాలు ఇస్తే గర్వంగా భావించే తాలూకిది. వచ్చినవారు అతిథులు కానే కాదు.. ముమ్ముందు మాట్లాడుకోవచ్చు గానీ, ప్రస్తుతానికి వారితో ఒనగూడే విషయమై స్పష్టతే లేదు. ఇంటికొచ్చినవారు అతిథులే అనుకోవడం సరే గానీ, వచ్చిన ప్రతి ఒక్కరూ అతిథులే అనడం సరికాదు. వచ్చినవారికి కడుపు నింపడంలో తప్పు లేదు.. తప్పు కానే కాదు. కానీ, సంప్రదాయాలు మరిచి వచ్చినవారి ముందు సాగిలపడేలా వ్యూహరచన చేసిన తీరే బాధాకరం. ఆలోచన ఎవరిదో, అనుకరణ మరెవరో గానీ, ఆడపడుచులతో పాదాలపై నీళ్లు పోయిస్తూ తుడుచుకునేందుకు తువాలు అందిస్తున్న తీరు, అందునా స్వయంగా తుడుస్తున్న తీరు హేయం. అడుసు తొక్కనేల.. కాలు కడుగనేల..? చూడకుండా కాలేస్తే చూసీచూడనట్టుగానే వ్యవహరించేవారేమో గానీ, చూసి మరీ కార్యానికి శ్రీకారం చుడితే బానిసత్వపు బీజాలకు ప్రేరణగా భావించాలా.. బరితెగింపు కార్యానికి గిరిగీసిన తీరు అనాలా? వాదనలు అక్కర్లేదు.. ప్రతివాదనలకు తావులేదు. కాళ్లకు నీళ్లివడం వేరు, కాళ్లు కడిగి తుడవడం మరింకా వేరు. తప్పొప్పులు.. మానమర్యాదలు.. సమయాన్ని బట్టి, సందర్భాన్ని అనుసరించి స్వీకరణ, సమర్పణలు జరగాలే తప్ప అసందర్భంగా, అన్యాక్రాంతంగా అన్నీ చేస్తానంటే అపహాస్యం తథ్యం, అపకీర్తి నిత్యకృత్యం. కాకతీయ రాజుల పాలనాసామర్థ్యం, కళాఖండాల సృష్టిని పెంచిపోషించిన ఔన్నత్యం, శత్రుమూకలపై ప్రదర్శించే పౌరుషం, ప్రజల జీవన విధానం, నరనరాన జనం జీర్ణించుకున్నపట్టుదల, పౌరుషాల గురించి ఎంత చెప్పినా తక్కువే. మాటకోసం ప్రాణాలైన వదులుకునే మడమతిప్పని తనం ప్రాంతవాసుల సొంతం. అతిథులను గౌరవించాలన్నా, మర్యాదలు ఇచ్చిపుచ్చుకోవాలన్నా ఓరుగల్లు బిడ్డల తర్వాతే ఎవరైనా. ఈ విషయాలను ప్రకటించడంలో అతిశయోక్తి కాదు, అతి అస్సలే లేదు. మంచికి తలవంచే తీరు, చెడు ఎదురైతే నిలదీసే ధైర్యశాలురు. రామప్ప ఓ కీర్తి కిరీటం. చరిత్రను సమస్తులకు బోధిస్తూ, ప్రత్యక్షులకు కంటికింపుగా కనిపిస్తూ తన స్థాయిని విశ్వవ్యాప్తంగా నిలుపుకొంటున్న అత్యద్భుతం. పేరు వింటేనే ఓ మధురం, కళారూపు చూస్తే మహదానందం. భంగిమల భవితవ్యం తేల్చడానికి, శిల్పాల సౌందర్యం తరచిచూడటానికి.. ఎంతకీ అంతుచిక్కనిదిగానే ఉంది, ఎప్పటికీ తేలని మహా రహస్యంగానే మారింది. ఒళ్లంతా కళ్లు చేసుకొని చూసినా, అణువణువు తడిమినా అర్థంగాని విషయాలెన్నో.. ఆ మాటకొస్తే విశేషాలు లెక్కకు మిక్కిలి. కట్టడమే ఓ మిస్టరీ. ఇసుకలో పేర్చిన కూర్పు.. ఎక్కడా కించిత్ వంకపెట్టడానికి కూడా అవకాశం కల్పించని కళాకారుల నైపుణ్యం.. శతాబ్దాలు గడిచినా చెక్కుచెదరని నిర్మాణ కౌశలం.. అన్నీ వింతలే, ఎన్నెన్నో ప్రత్యేక తీరుతెన్నులు. చరిత్ర గురించి, వీరనారీత్వం గురించి చెప్పడం మళ్లీ మళ్లీ వల్లె వేయడమే. తెలంగాణ బిడ్డ తెగిస్తే ఏం జరిగిందో మేడారానికి తెలుసు, ఐలమ్మ వారసులకు ఎరుక, బతుకు లేదని పాతేయాలని చూసినా ప్రపంచమంతా చుట్టొచ్చిన బతుకమ్మకు అంతకుమించి తెలుసు. గతం ఇంతకన్నా ఎంతో మధురం, మరెంతో ఘనం. అంతెందుకు మొన్నటిమొన్న కిరణుడు హెలీకాప్టర్ దిగీదిగంగానే రాళ్లిసిరిన రాయినిగూడెం, కుర్చీ నుంచి రోశయ్యను కదలకుండా చేసిన విధానం, అహంకారపు ఆంధ్రా పెత్తందారీని అడుగడుగునా నిలువరించిన పౌరుషపు నేలగా దీన్ని సమస్త జగత్తు చూసినదే. ఇంటికొచ్చిన అతిథులను కడుపునిండా సత్కరించి సాగనంపే సంప్రదాయం తెలంగాణ సొంతం. మర్యాద ఇచ్చిపుచ్చుకోవడంలో ఈ ప్రాంత ప్రజల తర్వాతే ఎవరైనా, ఎంతటి వారైనా. అంతటి ఘనకీర్తిని కాళ్లబేరానికి పెడితే చరిత్ర క్షమిస్తుందా.. తరాలు అంత తేలిగ్గా మర్చిపోతాయనుకోవాలా? పాలన- పథకాలు, మంచి-చెడు, రాజకీయం- రాజసం, వాదనలు- వితండవాదాలు, ఆరోపణలు- ప్రత్యారోపణలు, దుమ్మెత్తిపోసుకోవడం- ఒళ్లంతా పూసుకోవడం, అధికారం-ప్రతిపక్షం, ఇంటా-బయట.. ఇలా మనకు మనంగా ఎన్నైనా భరిస్తాం. ఇంట్లో ఎన్ని లొల్లులున్నా బయటకు మాత్రం ఒక్కటిగానే అనే తీరుకు పేటెంట్ మనమే. పరాయి ముందు అంతా ఒక్కటనే బడాయి చూపాల్సిందే, చూపుతున్నాం, చూపుతాం కూడా. కానీ, కాళ్లబేరానికి పెట్టి, త్యాగజీవి ఔన్నత్యాన్ని తాకట్టు పెడతానంటే ఇంటివాడైనా మంట్లె గలిపే రక్తం ఇక్కడి సొంతమే. రామలింగేశ్వరుడి సాక్షిగా హేమాహేమీల సౌజన్యంలో అందాల ఆరబోతకు వచ్చిన అతివలకు అతిథి మర్యాదల్లో సాష్టాంగపడిన తీరుకు సమస్తులు

# సిజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్




పులివెందుల **(కదిలించే వార్త) మే 21:** పులివెందుల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్: స్నేహ ప్రత్యూష, డాక్టర్: శాంత కుమార్, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య లకు. జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్: ఖాజా మొద్దీన్ సమావేశం ఏర్పాటు చేసి,ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయి కాబట్టి నీరు నిల్వలు ఉండే అవకాశం ఉంది కాబట్టి దానివల్ల దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు అందరూ జాగ్రత్తగా ఉండి ఫీవర్ సర్వేలు లార్వా సర్వేలు నిర్వహించి ఎక్కడైనా జ్వరాలు వచ్చినట్లయితే నాకు మరియు సబ్ యూనిట్ ఆఫీసర్ కు వైద్య సిబ్బంది తెలియజేయాలని వైద్యాధికారులకు డాక్టర్: ఖాజా మొద్దీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమములో డాక్టర్: ఖాజా మొద్దీన్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలు అవుతుంది కాబట్టి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి అని, ఎవరికైనా జ్వరం ఉన్నట్లు అయితే దగ్గరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు వచ్చి రక్తపరీక్షలు చేయించుకొని వ్యాది నిర్ధారణ చేయించుకొని చికిత్స చేయించుకోవాలి అని డాక్టర్: ఖాజా మొద్దీన్ అన్నారు.

### మహానాడు నిర్వహణ

# కమిటీ నెంబర్ గా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి..



పులివెందుల **(కదిలించే వార్త) మే 21:** కడప జిల్లా హెడ్ క్వార్టర్ అయిన కడపలో ఈనెల 27, 28, 29 న నిర్వహించే మహానాడు కార్యక్రమానికి పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మహానాడు నిర్వహణ కమిటీ మెంబర్ గాను అలంకరణ కమిటీ మెంబర్ గా మరియు వాలంటీర్ల నిర్వహణ కమిటీ కో కన్వీనర్ గా పార్టీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ తనపై ఎంతో నమ్మకంతో కల్పించినటువంటి బాధ్యతను 100% ఎ టువంటి ఆటంకాలు అడ్డంకులు జరగకుండా మహానాడు విజయవంతనికి కృషి చేస్తానని తెలిపారు.

# హనుమాన్ జయంతికి ఏర్పాట్లు సిద్ధం

## ఆలయ వ్యవస్థాపకులు షరీఫ్.



పులివెందుల **(కదిలించే వార్త) మే 21:** పులివెందుల టు కదిరి రోడ్డు కంకర మిషన్ వద్ద కొలువై ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం జరగబోవు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఆలయ వ్యవస్థాపకులు షరీఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని ఆలయంలో ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకారం ఆలయ ప్రాంగణంలో గ్రామోత్సవం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పులివెందుల నియోజకవర్గ ప్రజలు హనుమాన్ జయంతి రోజు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఎవరైనా అన్నదాన, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించు వారు ఈ 8008821129 సంప్రదించవలెనని తెలిపారు

# ప్రకృతి వ్యవసాయ ర్యాలీలు సన్మానాలు




లింగాల **(కదిలించే వార్త) మే 21:** లింగాల మండలం ఇప్పట్ల,అక్కులాగారిపల్లి పెద్దకూడలా గ్రామంలో ఈరోజు ప్రకృతి వ్యవసాయ గ్రామసభ లో భాగంగా ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సన్మాన కార్యక్రమంలో రైతులు సర్పంచ్ రామచంద్రారెడ్డి, లక్ష్మీదేవి, రజిని కి సన్మానం కార్యక్రమం చేయడం జరిగింది. మరియు ప్రకృతి వ్యవసాయ నినాదాలతో పిఎండిఎస్ నవధాన్యాల పద్ధతులను పాటించాలని ర్యాలీ చేయడం జరిగింది మరియు గ్రామంలో రైతుల మరియు సంఘ సభ్యుల సమక్షంలో మీటింగ్ పెట్టుకుని ప్రకృతి వ్యవసాయాన్ని అందరూ పాటించేలా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది అక్కడికి వచ్చిన రైతులకు ప్రకృతి వ్యవసాయం పద్ధతుల తో పండించినవి తినడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని పి ఎం డి ఎస్ నవధాన్యాలు ఖాళీగా ఉన్న భూముల్లో వేయడం వలన వాటి వేర్ల నుండి భూమికి కావాల్సిన ద్రవ పదార్థం అందుతుందని అదేవిధంగా ప్రధాన పంటకు కావలసిన పోషకాలు అంది పంటలు దిగుబడి బాగా పొందవచ్చని ఘనజీవామృతం, ద్రవజీవామృతం సర్వాంతానికి వాడుతూ పురుగులు, తెగుళ్లకు, కషాయాలు వాడుకోవడం వలన భూమి మరియు మన ఆరోగ్యం బాగు పరచుకోవచ్చని అదేవిధంగా ముందు వారి పొలంలో పిఎండిఎస్ వేసిన రైతులు శ్రీనివాసులు రెడ్డి, కొండారెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, పోలిరెడ్డి తో వారి అనుభవాలు వాటి నుండి యొక్క ఉపయోగాలు అందరికీ అర్థమయ్యేలా వివరించారు అన్నారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ . భాస్కర్ రెడ్డి మరియు, యూనిట్ ఇంచార్జ్ జయ నాయక్ . మానస ,రైతులు డ్వాక్రా సభ్యులు సిబ్బంది ఐ సి ఆర్ పి స్ శోభారాణి, శశికళ, అరుణ,కాసింబీ, యశోద,గంగభవాని , రమణ,బదుల్ల బీ, అనూష హాజరు కావడం జరిగింది

# భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి మార్గం.



తొండూరు **(కదిలించే వార్త) మే 21:** భాగవత సప్తాహం మోక్ష ప్రాప్తికి మార్గమని రాజ్య సభ మాజీ సభ్యులు,ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. బుధవారం తొండూర్ మండలం, అగుడూరు శ్రీ కోదండ రామ స్వామి దేవాలయం లో జరిగిన భాగవత సప్తాహం కార్యక్రమం లో తులసి రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక మానవుడు అన్నీ వుండి కూడా అశాంతితో అలమటిస్తున్నాడన్నారు ఈ పరిస్థితిలో భాగవత సప్తాహం లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానవునికి ప్రశాంతతను కలిగిస్తాయన్నారు.



శ్రీమన్నారాయణుని అవతార లీలా గాథా వైభవమే శ్రీ మద్ భాగవతం అన్నారు. ప్రహ్లాదుడు, ధ్రువుడు ,అంబరీషుడు, ముచికుందుడు తదితర భక్తుల గాథల ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ప్రసాధించే మోక్ష శాస్త్రమే భాగవతం అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగవతులు శ్రీయుతులు బాలకృష్ణా రెడ్డి,చంద్ర మౌళీశ్వర్ రెడ్డి, రఘురామి రెడ్డి,సుధాకర్ రెడ్డి,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగ రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబ్ రోటరీ తనిఖీ

## సబ్ యూనిట్ అధికారి : సిద్దయ్య




పులివెందుల**(కదిలించే వార్త) మే 21:** పులివెందుల:నల్లపురెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తనిఖీ చేయడమైనది. ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ ను ఈ నెలలో ఏమైనా మలేరియా డెంగ్యూ కేసులు నమోదు అయినాయా అని వివరాలు తెలుసుకోవడమైనది. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త తప్పనిసరిగా ప్రతి గ్రామాన్ని ప్రతి ఇంటిని సందర్శించి జ్వరాల సర్వే, లార్వా సర్వే నిర్వహించి ప్రజలకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకోవాలని ఒకవేళ ఎవరికైనా జ్వరం ఉన్నట్లయితే మలేరియా, డెంగ్యూ రక్తపరీక్షలు నిర్వహించి ల్యాబ్ కు అందజేయాలని, మలేరియా కానీ డెంగ్యూ కానీ నిర్ధారణ అయితే వెంటనే సంబంధిత సూపర్వైజర్ కు మరియు వైద్యాధికారికి తెలియజేయాలని, నరేష్ తెలియజేయడమైనది.

# గ్రామాలల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

## వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,

## జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి




వేముల **(కదిలించే వార్త) మే 21:** వేముల మండలం లోని అన్ని గ్రామాలల్లో ఎంపీపీ, జడ్పీటీసీ నిధులతో మండల అభివృద్ధి కి ప్రత్యేక చొరవ చూపినట్లు వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి పేర్కొన్నారు.అలాగే మండల లోని అన్ని పంచాయతీ లలో పారిశుధ్యం పై అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అన్నారు.బుదవారం ఉదయం వేముల మండలం లోని స్థానిక వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని సభాభవనం నందు ఎంపిడిఓ రాధ కృష్ణవేణి ఆధ్వర్యంలో ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకటనారాయణ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, మాట్లాడుతూ సర్పంచ్ లు ఎంపీటీసీ లు అధికారులు చొరవ తీసుకుని గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు,ఎంపీపీ జడ్పీటీసీ నిధులతో మండలంలో పలు అభివృద్ధి పనులుచేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి పనులు కల్పించాలని సూచించారు. గ్రామాలలో వీధిలైట్లు మరమ్మతులు చేయాలని ఆదేశించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని సూచించారు, అంతేకాకుండా రైతులకు సబ్సిడీ ద్వారా డ్రిప్పు స్పింక్లర్స్ అందిస్తున్నట్లు తెలిపారు,తహశీల్దార్ ఇందిరా రాణి మాట్లాడుతూ ఎక్కడ అయిన రెవెన్యూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిస్కరిస్తాము అని అన్నారు. ఆర్డబ్ల్యు ఎస్ ఏ ఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ అయిన తాగునీరు సమస్య ఉంటే తమ దృష్టికి తీసుక రావాలని కోరారు.ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ అరటి రైతులకు నష్ట పరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపించాం అని,అలాగే ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అందించే పరికరాలపైన వివరించారు. విద్యుత్ శాఖ పై పలు సమస్యలు రావడం తో వెంటనే అధికారులు సమస్యలు పరిష్కరించాలని ఎంపిడిఓ తెలిపారు,అంతే కుండా ప్రతి అధికారి తప్పకుండా సమయ పాలన పాటించాలని ఎవరైనా సమయ పాలన పాటించ కుండా విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ఆర్ అండ్ బి ఏ ఈ గణేష్ మాట్లాడుతూ మండలం లో చేపట్టిన రోడ్డు ల స్థితి గతులను వివరించారు.అలాగే మండల పంచాయతీ రాజ్ ఏ ఈ అబ్దుల్లా మాట్లాడుతూ మండలం లో వివిధ నిధులతో చేపట్టిన పనుల వివరాలను సభదృష్టికి తీసుకువచ్చారు. ఏ పి యం ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి డ్వాక్రా రుణాలు విరివిగా అందిస్తాం అని,అలాగే సబ్సిడీ ద్వారా అందించే సోలార్ల ను ఉపయోగించుకోవాలి అన్నారు.పెండ్లూరు సర్పంచ్ నాగేళ్ళ పార్వతమ్మ ఉపాధి పనుల అవకతవకలపై సభలో వినతి పత్రాన్ని అందజేశారు, అవకతవకలను అరికట్టక పోతే కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ నరసింహ రెడ్డి, నీలావతి,లక్ష్మీదేవి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా,సర్పంచ్ లు నాగేళ్ల పార్వతమ్మ,మూలి చెన్నారెడ్డి, రామాంజనేయ రెడ్డి,రంగనాథ ము, సాకే రమంజనమ్మ, అర్జున్, మణికంఠ, అధికారులు ,ఉద్యాన అధికారి రాఘవేంద్ర రెడ్డి,వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి,ఆర్ అండ్ బి ఎ ఈ గణేష్ కుమార్ రెడ్డి, పి ఆర్ ఎ ఈ అబ్దుల్లా, ఏ పి ఓ పుష్ప లత, ఏపీఎం ఆంజనేయులు,డాక్టర్ శరణ్య, ఐసిడిసి అధికారులు హసీనా,పంచాయతీ సెక్రటరీ లు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- కుట్టు శిక్షణ మహిళలతో జిల్లా కలెక్టర్

- ఉపాధి హామీ కూలీలకు వసతులపై ఆరా తీసిన కలెక్టర్

**అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి**





- ఆత్మకూర్ /**(కదిలించే వార్త) మే 21:** అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించవలసిన బాధ్యత ఉందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించి, మందుల స్టోర్ రూమ్ ను, ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ ప్రవీణ అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని అన్నారు. గ్రామస్తులు సాయంత్రం వేళ ఎవరు ఉండటం లేదని కలెక్టర్ దృష్టి తీసుకుపోవడంతో స్పందించిన కలెక్టర్ వెంటనే డిఎంహెచ్వో కు 24 గంటలు వైద్య సేవలు అందే విధంగా చూడాలని ఆదేశాలను జారీ చేశారు. వర్షాకాలం సీజన్లో రైతులు అనారోగ్యాలకు, తేలుకాటు పాము కాటుకు గురై అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కావలసిన మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు . పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని కుట్టు శిక్షణ కేంద్రం ను పరిశీలించి మహిళలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారితో సమావేశం ఏర్పాటు చేసి కొట్టు శిక్షను నేర్చుకున్న వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. మీకు ఎన్నో అవకాశాలను అందిస్తామని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీకు అన్ని వసతులు అందుతున్నాయా అని ఆరా తీశారు. బ్యాంకులో వారితో మాట్లాడి మీకు కావాల్సిన రుణ వసతులు కూడా కల్పిస్తామన్నారు. కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలందరూ ఉపాధిగా ఎంచుకోవాలని సూచించారు. మండలంలోని గుడేప్పాడు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులను పరిశీలించి ఉపాధి హామీ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. నాణ్యతతో కూడిన పనులు చేయించాలని అప్పుడే మంచి పేరు వస్తుందని సూచించారు. గ్రామంలో అన్ని వసతులు కల్పించి ప్రజలకు సేవలు అందించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డి ఎం హెచ్ వో అప్పయ్య, ఎంపీఓ విమల, డిప్యూటీ తాసిల్దార్ భాస్కర చారి, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

### రైతుల మీద ఒక రూపాయి కూడా

# భారం పడకుండా క్రాప్ లోన్స్ రెన్యువల్ చేయలి

## జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల **(కదిలించే వార్త) మే 21:** రాష్ట్రంలో రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అటువంటి రైతుల పైన ఒక రూపాయి కూడా భారం పడకుండా క్రాప్ లోన్స్ రెన్యువల్ చేయలని బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ అధికారులతో ఎంపీ అవినాష్ రెడ్డి సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రతి ఏడాది క్రాప్ లోన్ రెన్యూవల్ చేసుకోవడంలో భాగంగా, గత ఏడాది రైతుల క్రాప్ లోన్ రెన్యువల్స్ సమయంలో రైతులతో డబ్బులు కట్టించుకొని రైతులకు రెన్యువల్ చేయకుండా బ్యాంకు అధికారులు తప్పిదంతో వదిలేశారు. ఇప్పుడు రైతులపై అధిక వడ్డీ భారం బ్యాంక్ అధికారులు మోపడంతో కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలి పులివెందుల బ్రాంచ్ వెళ్ళి మేనేజర్ తో మరియు అక్కడినుండే కడప రీజినల్ మేనేజర్ తో ఫోన్ లో మాట్లాడి రైతుల మీద ఒక రూపాయి కూడా భారం పడకుండా క్రాప్ లోన్స్ రెన్యువల్ చేయాలని



కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశించడం జరిగినది... అలాగే రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ మరియు ఆర్బిఐ మార్గదర్శకాలు ప్రకారం రుణాలు పెంచి చేయవలసిందిగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ఎంపీ అవినాష్ రెడ్డి నివాసం వద్దకు వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి కష్టనష్టాల గురించి అడిగి తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి మార్గం చూపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### ప్రైవేట్ కార్పొరేటు

# విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాల విక్రయిస్తున్న పాఠశాలల ను సీజ్ చేయాలి..**




కడప/ విజయవాడ **(కదిలించే వార్త) మే 21:** రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల వారు విద్యా సంవత్సరం 2025-2026 ప్రారంభం కాకమునుపే ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నటువంటి పాఠశాలల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాల వారు విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే రంగురంగుల కరపత్రాలతో ప్రచారాలు అడ్మిషన్లు చేపడుతున్నారని పాఠశాల ప్రారంభం కాకమునుపే మా యొక్క పాఠశాలలో అడ్మిషన్ చేసుకోవాలి మా యొక్క పాఠశాల సీబీఎస్సీ మా పాఠశాలలో ఉన్నది అని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. అదేవిధంగా మరోవైపు జిల్లాల లోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల వారు హాస్టల్ పర్మిషన్ లేకపోయినా కూడా ఒక్కో విద్యార్థి దగ్గర నుండి హాస్టల్ పేరిట 80 వేల రూపాయలు నుండి 90 వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా మా యొక్క పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ షూ టై బెల్ట్ లాంటివి మా యొక్క పాఠశాలలోనే కొనుగోలు చేసుకోవాలని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ప్రవేట్ పాఠశాల వారు డిమాండ్ చేస్తా ఉన్నారు. పుస్తకాల ఒక్కొక్క సెట్టు 6000 నుంచి 10000 రూపాయల వరకు పాటు పుస్తకాలు విక్రయిస్తున్నారు అదే విధంగా ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాల వారు కూడా ఫీజ్ స్ట్రక్చర్ నోటీసు బోర్డులో అతికించకుండా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు. ఆ యొక్క పాఠశాలల పై తక్షణమే శాఖపరమైనటువంటి చర్యలు తీసుకొని ఆ యొక్క పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని కోరుచున్నాము లేని పక్షంలో భవిష్యత్తులో పాఠశాలలు ఎదుట ప్రభుత్వ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీ వర్ధంతిని

# ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



కడప **(కదిలించే వార్త) మే 21:** భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ. వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిరాజుద్దీన్ విలేకరులతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతీయ యువత సాధికారత కోసం తీసుకున్న కట్టుబాట్లను, సాంకేతిక రంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని, పంచాయితీరాజ్ వ్యవస్థలను బలోపేతం చేసిన దిశగా ఆయన తీసుకున్న చర్యలను గుర్తు చేసుకున్నారు. ఆయన కలలు కన్న భారతదేశాన్ని సాధించేందుకు తన ఆదర్శాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఓ బి సి జిల్లా చైర్మన్ కుల్లాయప్ప, మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీక్ ఖాన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సత్తార్, శ్యామలమ్మ, హరిప్రసాద్, శీలం గంగయ్య పాల్గొన్నారు.

# ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి..

## -ఆర్ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్



కడప **(కదిలించే వార్త) మే 21:** అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో కడప నగరంలోని స్థానిక ఆర్జెడి కార్యాలయంలో ఆర్జేడి శామ్యూల్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్. అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చరణ్ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఇష్టానుసారంగా విద్యార్థులను, విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు అన్నారు. అంతేకాకుండా విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేసే విధంగా టెక్నో. ఈ టెక్నో. ఒలంపియాడ్. ఇంటర్నేషనల్. ఈ విధంగా పేర్లు చెప్పి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర వేలాది రూపాయలు ఫీజులు రూపంలో వసూలు చేస్తా ఉన్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు అయితే పాఠశాలలు ప్రారంభం కాకముందే అడ్మిషన్ ఫీజు పేరుతో ఇప్పటికే 25 శాతం ఫీజు కట్టించుకుని ఉన్నారని వారన్నారు. కొన్ని పాఠశాలలు అయితే ఉపాధ్యాయులకు వేసవి సెలవులు ప్రకటించకుండా ఉపాధ్యాయులు దగ్గర అడ్మిషన్స్ చేయాలని ప్రైవేటు ఉపాధ్యాయులు మానసికంగా ఇబ్బంది పెట్టి అడ్మిషన్స్ నిర్వహిస్తా ఉన్నారన్నారు. కావున ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని స్టూడెంట్స్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు హరీష్. గ్లాడ్సన్. ప్రమోద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### 101 రోజులు భక్తిశ్రద్ధలు

# కనబరిచిన భక్తుడు రాజుకు సన్మానం

## వివిధ క్షేత్రాలకు బయలుదేరుతున్న హనుమాన్ భక్తులు



ఆత్మకూరు/ **(కదిలించే వార్త) మే 21:** బుధవారం ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల నుండి కొండగట్టు ధర్మపురి భద్రాచలం మొదలగు క్షేత్రాలకు హనుమాన్ మాలాధారణ భక్తులు బయలుదేరుతున్నారు.22 హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ భక్తులు మొక్కుకున్న ప్రకారం వివిధ క్షేత్రాలకు పయనం అవుతున్నారు. వారి వారి కుటుంబ సభ్యులు ఆయా దేవాలయాలలో పూజలు జరిగించుచు భక్తిశ్రద్ధలతో హనుమాన్ భక్తులను సాదరముగా సాగనంపుతున్నారు. ఈ సందర్భంగా నీరుకుళ్ళ గ్రామంలో 101 రోజులు అత్యధిక దినములు భక్తిశ్రద్ధలు కనబరిచిన బలవంతుల రాజును నీరుకుళ్ళ పెంకలపేట కేశవపురం లోని తన తోటి హనుమాన్ భక్తులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు అల్లం నరసింగం, యు. చందు బలవంతుల శ్రీకాంత్, బోయిని రాజ కుమారు, కావట్టి రాజు, నిఖిల్, నర్రా రాజు మొదలగు స్వాములు పాల్గొన్నారు.

## ఔత్సాహికులైన యవ మహిళలకు
# టెక్స్టైల్ పార్కులో ఉద్యోగాలు ఇస్తాము
### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఆత్మకూరు **(కదిలించే వార్త) మే 21:** ఆత్మకూరు మండల కేంద్రంలోని స్వర్ణ భారతి మండల సమాఖ్య లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను కలెక్టర్ మేడం స్టిచింగ్ మిషన్స్ మరియు స్కూల్ యూనిఫామ్స్ కుడుతున్న మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడినారు. అదేవిధంగా మన మండలమునకు మన ఎమ్మెల్యే సహకారం తో మనకు కుట్టు మిషన్స్ వచ్చాయన్నారు .18 నుండి 34 వయస్సు వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి టెక్స్టైల్ పార్క్ లో ఉద్యోగాలు ఇప్పించే విధంగా కృషి చేస్తున్నామని కలెక్టరు భరోసా ఇచ్చారు .ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ , డిపిఎం ప్రకాశ్ , ఏపీఎం లలితా దేవి ,సీసీ లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి రుద్ర పాల్గొన్నారు.

## వేంపల్లెలో ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు...

వేంపల్లి.. **(కదిలించే వార్త) మే 21:** వేంపల్లెలోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ మరియు హిందూ బంధువుల ఆధ్వర్యంలో హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం 2వ రోజు ఆలయంలో అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో ఉదయం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, మహాకుంభ ఉపకుంభ,ఆరాధనం, రామాయణ గాయత్రి హోమం, రామాయణ మూలమంత్ర హోమం,పురుషసూక్తం, మూలవర్లకు పంచామృతాభిషేకం అనంతరం విశేష అలంకారం, అర్చన మహామంగళ హారతి, సాయంత్రం ద్వారారధన, మహాకుంభ ఆరాధన, మన్యుసూక్త ధన్వంతరి హోమం,హనుమ మూల మంత్ర హోమం, సుదర్శన హోమం,అర్చన మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ అర్చకులు హరిప్రవీణ్ మాట్లాడుతూ 22వ తేది ఉదయం ఆలయంలో రామతారక హోమం, హనుమాన్ మూలమంత్ర హోమం,మహా పూర్ణాహుతి అభిషేకం తదితర పూజలు నిర్వహించనున్నారు.అలాగే సాయంత్రం వేంపల్లె పట్టణ పురవీధుల్లో డప్పులు, బాణసంచాలు,కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాల నడుమ అత్యంత వైభవోపేతంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ఈసందర్భంగా నిర్వహించే గ్రామోత్సవంలో హిందూ బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సర్పంచ్ చొరవతో పారిశుధ్యం మెరుగునకు చర్యలు



వేంపల్లె **(కదిలించే వార్త) మే 21:** వేంపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు చొరవతో పారిశుద్ధం మెరుగునకు చర్యలు తీసుకున్నారు. బుధవారం స్థానిక ఎస్సీ కాలనీలో పారిశుధ్యం పనులను చేపట్టారు. గత నెల రోజులుగా కాలువలో చెత్తాచెదారులు చేరుకుపోయి మురుగునీరు అంతా రోడ్డుపైకి వస్తోంది. దీంతో వార్డు మెంబర్ బాబయ్య సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారు. దీంతో ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పారిశుద్ధ్యం, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ ఈ సందర్భంగా కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు వచ్చిందని సర్పంచ్ తెలిపారు. త్వరలో త్రాగునీటి సమస్య లేకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రాజకీయాలలో పరిణీతి
## చెందిన నాయకుడు మా నారా లోకేష్
### మండల కన్వీనర్ రామ మునిరెడ్డి



వేంపల్లి **(కదిలించే వార్త) మే 21:** వేంపల్లి టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత5 సంవత్సరాల తరువాత ప్రజాస్వామ్య యుతంగా మాట్లాడగలిగిన డిమాండ్ చేయగలిగిన సంఘాలు గత 5 సంవత్సరాలు తమకు ఎదురుతిరిగిన లేదా తమను ప్రశ్నించిన వారిపై ముప్పేట దాడి "తెలుగు మీడియం" ను కనుచూపుమేరలో కనపడకుండా ఆ మాటే వినపడకుండా చేసినా పాతిక వందల రూపాయల ప్రమోషన్ లు ఇచ్చినా ఏకపక్షంగా 3, 4, 5 తరగతులు ఉన్నత పాఠశాలల్లో కలిపినా నాడు-నేడు అంటూ పగలు రాత్రి తేడా లేకుండా గతంలో సివిల్ ఇంజనీర్లు చేసే పనులు చేయించి హెచ్ఎం లను వేధించినా క్షేత్రస్థాయి పర్యటనలంటూ ఇల్లిల్లూ తిరిగి టీచర్లను గ్రామాల్లో చులకన చేసినా ఎన్నికల సమయంలో కూడా ఇదే పద్ధతి కంటిన్యూ చేసినా మెరుగయిన తరువాత సంగతి కూడా ఇవ్వకుండా పై చర్చలకు పిలిచినా దేశ చరిత్రలోనే మొదటి సారిగా కన్నా ఫిట్మెంట్ తగ్గించినా ఇంకా పలురకాల కోతలు విధించినాఇంకా ఎన్నో చేసినా బ్రాందీ షాపుల వద్ద ఉపాధ్యాయులకు డ్యూటీ లు వేసి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినప్పుడు ఇలాంటి చర్చల వాతావరణమే లేదు అప్పుడప్పుడు అమాత్యుల వారు వేసుకొని కూర్చొని ఉండటం



ఎదురుగా నిలబడి మాట్లాడే ఫోటోలు మాత్రమే అగుపించేవి అన్నా అని ఆప్యాయంగా పిలిచే విద్యాశాఖను బాగు చేద్దామనే మంచి ఉద్దేశంతో పనిచేస్తున్న మంత్రివర్యులు లోకేష్ గారికి సహకరించి పాఠశాలల పునరుజ్జీవానికి అందరం కలసి కృషి చేద్దాం తెలంగాణ వల్లి నామవేమ కుమార్ మడక శ్రీనివాసులు షేక్ మొహమ్మద్ పాల్గొన్నారు

## కాపు నాడు నూతన క్యాలెండర్ ను ప్రారంభించిన ఎంపీ



పులివెందుల **(కదిలించే వార్త) మే 21:** పులివెందుల పట్టణంలో కడప పార్లమెంటు సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి ని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ని కలిసిరాయల కాపునాడు నూతన తెలుగు క్యాలెండర్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావలి కృష్ణ తేజ రాష్ట్ర కార్యదర్శి మూర్తి శ్రీనివాసులు రాయల్ కాపునాడు సభ్యులు కావలి హరినాథ్ పాలెం రంగనాథ్ సర్పంచ్ పలువురు రాయల్ కాపునాడు నాయకులు పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబు చిత్రపటాన్ని అనంతపురం నగరం మున్సిపల్ కార్యాలయం వైఎస్ఆర్సీపీ మేయర్ చాంబర్ లో ఏర్పాటు



అనంతపురం **(కదిలించే వార్త) మే 21:** సీఎం చంద్రబాబు చిత్రపటాన్ని అనంతపురం నగరం మున్సిపల్ కార్యాలయం వైఎస్ఆర్సీపీ మేయర్ చాంబర్ లో ఏర్పాటు చేయించినతెలుగు యువత రాష్ట్ర అధికారప్రతినిధి సాకెలక్ష్మీనరసింహ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సరిపుడి శ్రీకాంత్ తెలుగుత యువత జిల్లా అధికార ప్రతిసాల రాంబాబు ఎస్సీ సెల్ జిల్లా నాయకులు నారాయణస్వామి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధతో వ్యక్తి మృతి



నల్లబెల్లి **(కదిలించే వార్త) మే 21:** అప్పుల బాధతో వ్యక్తి మృతి చెందినట్టు ఘటన నల్లబెల్లి మండలం బోలోనిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. విషయాల్లోకి వెళ్తే నల్లబెల్లి మండలం బోలోనిపల్లె గ్రామానికి చెందిన బిక్కనూరు శుభాష్,తండ్రి రాజమల్లు 29 సంవత్సరాలు అనే అతను బైక్ మెకానిక్ గా పని చేస్తున్నాడు ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఇతను కొత్తగా ఇంటి నిర్మాణం కోసం అప్పులు చేసి ఇల్లు కట్టుతుండగా అప్పులు ఎక్కువ కావటం తో అప్పులు కట్టలేక బాధతో త్రాగుడుకి అలవాటై రెండు రోజుల క్రితం పురుగుల మందు త్రాగి ఆత్మ హత్యకు పాల్పడగా కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించరు.చికిత్స చేస్తుండగా ఈరోజు ఉదయం మరణించాడని స్థానిక ఎస్ఐ వి. గోవర్ధన్ తెలిపాడు.

# సమస్యలు పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

**జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ**

**సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**










అనంతపురం,**(కదిలించే వార్త) మే 21:** జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు దృష్టికి సమస్యలు మళ్ళీ పునరావృతం కాకుండా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, టిటిడి బోర్డు సభ్యులు మరియు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, డిప్యూటీ సిఈఓ రామసుబ్బయ్య, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, ఉమ్మడి అనంత జిల్లాలలో సమస్యలను జడ్పిటిసిలు, ఎంపీపీలు ఆయా శాఖల అధికారులకు లికిత పూర్వకంగా అందజేయాలని, వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్ లో పలు మరమ్మతు పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన సమస్యలు సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, సమస్యల పరిష్కరించిన తర్వాత సభ్యులకు తగిన సమాచారం అందించాలనన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జడ్పీ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా సర్వజన ఆస్పత్రిలో రాత్రిపూట కూడా తనిఖీలు చేయాలని, రాత్రిపూట డ్యూటీ వేసిన వారు ఎమర్జెన్సీలో ఉన్నారా లేదా అనేది తనిఖీలు చేయాలని ఆసుపత్రిని మరింత బలోపేతం చేయాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ని ఆదేశించారు. పలు పీహెచ్సీలలో ఆయా పడకలకు సరిపడాకంటే ఎక్కువమంది వస్తున్నారని, డ్రగ్స్ బడ్జెట్ కోసం స్పెషల్ సెక్రటరీకి లేఖ రాశామని, పీహెచ్సిలలో ఖాళీల గురించి ప్రతిపాదనలు పంపించామని, రాబోయే రోజుల్లో సేవలను మరింత మెరుగు పరుస్తామన్నారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో తాము పర్యటించామని, వజ్రకరూరు పిహెచ్సిలో డాక్టర్లు ఉన్నారా లేదా అనేది చూడాలని, లేకపోతే ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని డిసిహెచ్ఎస్ ని ఆదేశించారు. శెట్టూరు పిహెచ్సిని తనిఖీ చేసి డాక్టర్లు ఎందుకు అందుబాటులో ఉండడం లేదో రెండు వారాలలోపు నివేదిక అందించాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో గర్భవతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉందని, సీఎం ఎంపీల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకున్నారని, జిల్లా పర్యటనలో రాష్ట్ర గవర్నర్ దృష్టికి కూడా ఈ విషయమై ప్రజా ప్రతినిధులు తీసుకురావడం జరిగిందని, కేంద్రం క్షుణ్ణంగా పరిశీలించి మంచి నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల ఆసుపత్రులకు హెచ్డిఎస్ నిధులు ఇచ్చామన్నారు.గ్రూప్ 4 ఉద్యోగుల నియామకానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ఆసుపత్రులలో నర్సులు, టెక్నీషియన్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేశామన్నారు. రెండు వారాల్లో వీటిని పూర్తి చేస్తామన్నారు.పిహెచ్సి, సిహెచ్సి తనిఖీలకు సంబంధించిన ప్రొఫార్మాను తయారు చేయాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లోని పిహెచ్సి, సిహెచ్సిలను వికేంద్రీకరణ చేశామని,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు వారానికి ఒక పిహెచ్సి, సిహెచ్సిలను తనిఖీ చేసేలా చూడాలన్నారు. వారిచ్చే నివేదికల ఆధారంగా జిల్లా యూనిట్ గా డి ఎం హెచ్ ఓ చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్ లు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్న గైనకాలజిస్ట్ లు, చిన్నపిల్లల స్పెషలిస్టులు ఎవరైనా ఉంటే తెలియజేయాలని, వాకిన్ ఇంటర్వ్యూలు చేసి వారిని నియమిస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులు చేయకపోయినా డబ్బులు తీసుకోవడంపై ఏపిడిలను నియమించి తప్పులు జరిగితే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని డ్వామా పిడి ని ఆదేశించారు. త్వరలో రెవెన్యూ ప్రమోషన్లు జరుగుతాయని, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లకు కూడా ప్రమోషన్లు ఇస్తామని, ఆయాచోట్ల ఖాళీల సమస్య పరిష్కరిస్తామన్నారు. చుక్కల భూములకు సంబంధించి ప్రతి శుక్రవారం జాబితాపై సమావేశం పెట్టి దరఖాస్తులను పరిష్కారం చేస్తున్నామని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారి వివరాలను తెలియజేయాలని, అట్టి వారి భూములను చుక్కలభూమినుండి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చుక్కల భూములు సాగు చేసుకుంటున్న వారి అడంగల్ చూపించి బ్యాంకులు రుణాలు ఇవ్వాలని అధికారులు బ్యాంకులకు చెప్పాలని, ఈ విషయమై బ్యాంకులకు లిఖితపూర్వకంగా ఆదేశాలు కూడా జారీ చేస్తామన్నారు. చెరువుల కింద ,లోతట్టు ప్రాంతాల్లో, కాలువలు, వంకలలో అక్రమంగా ఇల్లు కట్టుకుని ఉన్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ విషయమై వారికి నోటీసులు కూడా ఇది వరకే జారీ చేశామని, నీళ్లు రాకమునుపే లోతట్టు ప్రాంతాల వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని మరొకమారు విజ్ఞప్తి చేశారు. కొత్తగా వచ్చిన ఆయా మండలాల ఏఈలకు ప్రోటోకాల్ గురించి వివరించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సభ్యులు తీసుకువచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం సర్వజన ఆస్పత్రిలో రోజుకు 2 వేలు వరకు తక్కువ కాకుండా ఓపిలు చూడడం జరుగుతోందని, తాము హాస్పిటల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని, గత నాలుగైదు నెలల నుంచి ఆస్పత్రి గాడిలో పడిందన్నారు. జిజిహెచ్ కు వచ్చిన ప్రతి రోగికి తగిన చికిత్స అందించి పంపిస్తున్నారన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ శెట్టూరు పీహెచ్సీలో డాక్టర్లు లేక ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, పేదవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, డాక్టర్లను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. గత ఐదు ఏళ్లలో ఎలాంటి రోడ్లు వేయలేదన్నారు. 50 ఏళ్ల నుంచి జిల్లాకు, కళ్యాణదుర్గంలో హాస్పిటల్ ద్వారా సేవలు చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కి సంబంధించిన సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో కలిసి తాను రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి విన్నవించుకున్నామని, ఈ విషయమై 2024 లో ఆగస్టులో కేంద్ర మంత్రి అమిత్ షాకు లేఖ రాశామని, ఆయన తిరిగి సమాధానం కూడా ఇచ్చారన్నారు. ఆర్డిటిని అందరం కలిసికట్టుగా కాపాడుకుందామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ చుక్కల భూముల విషయమై అత్యవసరమైన, స్పష్టమైన కేసులకు సంబంధించి రైతుల వివరాలు అందించాలని, దరఖాస్తులు ఏ స్థాయిలో ఉన్నాయో తెప్పించుకుని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నార్పల జడ్పిటిసి మరియు జెడ్పి డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని పిహెచ్సిలో స్కానింగ్ మిషన్ నిరుపయోగంగా ఉందని, స్కానింగ్ మిషన్ ఆపరేటర్ ను ఏర్పాటు చేయాలని, గర్భవతులకు స్కానింగ్ చేయించేలా చూడాలని, 55 వేల జనాభా ఉన్న మండలంలో ఆసుపత్రిని 30 పడకలకి పెంచాలని,24 గంటల పాటు డ్యూటీ డాక్టర్లను ఏర్పాటు చేయాలని, నగరంలోని జిజిహెచ్ లో శుభ్రత పాటించేలా చూడాలని, జెడ్పీ షాపులు నిరుపయోగంగా ఉన్నాయని, జడ్పీలో సబ్యులకు కోసం ఏర్పాటు చేసిన వసతి గృహాలు నిరుపయోగంగా ఉందని వాటినిఅవసరమైన మరమ్మతులు చేయించి సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వజ్రకరూరు ఎంపీపీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆసుపత్రి కట్టించామని, డాక్టర్లను, నర్సులను ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలో నిర్వహించే సమావేశాలకు విద్యుత్ ఏఈ రావడం లేదన్నారు. శెట్టూరు జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలోని పీహెచ్సీలో తగిన సిబ్బంది లేరన్నారు. ఆత్మకూరు జెడ్పిటిసి మాట్లాడుతూ పిహెచ్సిలో స్వీపర్ లేరని, రోగులకు మందులు అందడం లేదని, సమస్యలు పరిష్కరించాలని అంబులెన్సును పనిచేసేలా చూడాలన్నారు. జడ్పిటిసి మాట్లాడుతూ పశువుల షెడ్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఎమ్మెల్యే చెప్పాలని అధికారి నిర్లక్ష్యమైన సమాధానం చెప్పారన్నారు. అనంతపురం రూరల్ జెడ్పిటిసి మాట్లాడుతూ ఉపాధి పనులలో అవకతవకలు చేస్తున్నారని, కక్కలపల్లి, చియ్యేడు, కామారుపల్లి, తదితర గ్రామాల్లో పలువురు టెక్నికల్ అసిస్టెంట్లు 20 మంది కూలీలు పనులకు వచ్చినా 60 మంది వచ్చినట్లు రాస్తున్నారన్నారు. నల్లమడ జడ్పిటిసి మాట్లాడుతూ 2014 నుంచి చుక్కల భూముల దరఖాస్తుల పెండింగ్ ఉన్నాయని,వాటిని తొలగించాలన్నారు. రొళ్ల జడ్పిటిసి మాట్లాడుతూ మండలంలో రైతులు ట్రాన్స్ఫార్మర్ల కోసం దరఖాస్తు చేశారని, సీనియారిటీ లేకుండా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ట్రాన్స్ఫార్మర్లు ఇస్తున్నారని, సీనియార్టీ ప్రకారం ట్రాన్స్ఫార్మర్లు ఇచ్చేలా చూడాలన్నారు. కళ్యాణదుర్గం ఎంపిపి మాట్లాడుతూ ఎంపీపీ కార్యాలయానికి తగిన సిబ్బందిని నియమించాలన్నారు. ఇలా పలువురు ఎంపీటీసీ, జడ్పిటిసిలు తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఆయా శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు
# - 2025ను పటిష్టంగా నిర్వహించాలి

**జిల్లా కేంద్రంలో 7 వెన్యూ కేంద్రాలలో పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.**





అనంతపురం, **(కదిలించే వార్త) మే 21:** సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు - 2025ను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలు - 2025పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలను నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలను ఈనెల 25వ తేదీన ఆదివారం నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలకు 2,546 మంది అభ్యర్థులు హాజరవుతారన్నారు. జిల్లాలో 7 వెన్యూ కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పేపర్-1 పరీక్ష ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు, పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 4:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షల కోసం ఏడు మంది అధికారులను లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. దేశంలోని 787 జిల్లాలలో 77 జిల్లాల్లో సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలను నిర్వహించడం జరుగుతోందని, జిల్లాలో అత్యంత జాగ్రత్తగా పరీక్షలను నిర్వహించాలన్నారు. సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) పరీక్షలకు జిల్లా అబ్జర్వర్ గా ఎన్.యువరాజ్ ఐ.ఏ.ఎస్ ను నియమించడం జరిగిందన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. అన్ని కేంద్రాల వద్ద జామర్లను ఏర్పాటు చేయాలని, ముందు భాగం కనిపించేలా జామర్స్ ను ముందు, వెనక ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సెంటర్ ఇన్చార్జీలు ఎక్స్టెన్షన్ వైర్స్ పెట్టుకోవాలని, దానికి జామర్స్ ని కనెక్ట్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోని తరగతి గదుల్లో పవర్ పాయింట్స్ పనిచేసేలా చూడాలన్నారు. అన్ని కేంద్రాల వద్ద ఫ్రిస్కింగ్ చేపట్టడం చాలా ముఖ్యమని, అన్ని చోట్లా పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. వెన్యూ సూపర్వైజర్లు పరీక్ష కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తదితర అన్ని రకాల వసతులు కల్పించారా లేదా అనేది చూసుకోవాలన్నారు. యూపీఎస్సీ అధికారులతో లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లు సమన్వయం చేసుకొని పని చేయాలని ఆదేశించారు. సీనియర్ జిల్లా అధికారులను రూటు అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. అన్ని కేంద్రాల వద్ద బందోబస్తు పకడ్బందీగా ఉండాలని, అన్నిచోట్ల తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, మెడికల్ టీంలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని కేంద్రాలలోనూ నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బస్సులు ఆగేలా చూడాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందు ఖచ్చితంగా చేరుకోవాలని, ఉదయం 9:30 గంటలకు పరీక్ష అంటే 9 గంటలకు గేటు మూసివేస్తారని, మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్ష అంటే 2 గంటలకు గేటు మూసివేస్తారన్నారు. తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని, ఈ విషయాన్ని అభ్యర్థులు గమనించి ముందుగానే పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ కు అనుమతి లేదన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, వెన్యూ సూపర్వైజర్లు, లోకల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్లు మల్లికార్జునుడు, మల్లికార్జున రెడ్డి, తిప్పేనాయక్, రజిత, కళ్యాణి, రూట్ ఆఫీసర్లు లక్ష్మీనరసయ్య, సలీం భాష, రామచంద్రారెడ్డి, రామాంజనేయులు, రామసుబ్బారెడ్డి, కుష్బూ కొఠారి, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలు చేస్తున్న
## నాగభూషణంను విధుల్లోకి తీసుకోవద్దు
### వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి



కూడేరు **(కదిలించే వార్త) మే 21:** రాజకీయాలు చేస్తున్న సూపరింటెండెంట్ నాగభూషణంను విధుల్లోకి తీసుకోవద్దంటూ వైఎస్సార్ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి బుధవారం జేఎన్టీయూ వీసీ సుదర్శన్ రావును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ,మాజీ ఎంపీ ని దుర్భాషలాడారని వివరించారు. విశ్వవిద్యాలయం చదువులకు నిలయంగా మారాలి. అంతేగాని ఇలా రాజకీయాలను ప్రోత్సహించడం సరికాదన్నారు. నాగభూషణంను విధుల్లోకి తీసుకోవద్దని కోరారు.

## వీధి నాటకం ద్వారా ఎయిడ్స్ పై అవగాహన



కూడేరు **((కదిలించే వార్త) మే 21:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కూడేరులో వీధి నాటకం ద్వారా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ డబ్ల్యు ఎస్ డిఆర్పి రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఎయిడ్స్ ఏవిధంగా వస్తుంది నివారణ చర్యలు గురించి వివరించారు. ఎయిడ్స్ రోగుల పట్ల వివక్షత చూపొద్దని ప్రజలకు సూచించారు. ఎయిడ్స్ పై ప్రజలు అవగాహన పెంచుకొని చైతన్యవంతులు కావాలని తెలియజేశారు. కార్యక్రమంలో జోనల్ సూపర్వైజర్ శ్రీరాములు ,లింకు వర్కర్ రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి పై
## ఎమ్మెల్యే దగ్గుపాటి ఎప్పటికప్పుడు ఆరా

**బెంగళూరులో టిడిపి కార్యకర్త వెంకటేష్ కు మెరుగైన చికిత్సలు**

**ఖర్చుకు ఎక్కడా వెనకాడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**



అనంతపురం అర్బన్, **(కదిలించే వార్త) మే 21:** మంగళవారం రోజు జరిగిన అనంతపురం అర్బన్ నియోజకవర్గ మినీ మహానాడులో క్షణికావేశంలో ఆత్మహత్యయత్నం చేసిన వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఆత్మహత్య ప్రయత్నం తర్వాత వెంకటేష్ ను ముందుగా ప్రభుత్వాసుపత్రి ఆ తర్వాత అక్కడి నుంచి సవేరా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్సల కోసం వెంకటేష్ ను బెంగళూరుకు తరలించారు. వారితో పాటు టిడిపి నాయకులు డాక్టర్ హరిని పంపించారు. బెంగళూరులో వైద్యులతో ఎప్పటికప్పుడు వెంకటేశ్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీస్తున్నారు. వెంకటేష్ కు మెరుగైన చికిత్స అందాలని ఖర్చుకు ఎక్కడా వెనకాడ వద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు వెంకటేష్ కుటుంబ సభ్యులతో కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ధైర్యం చెబుతున్నారు.

# నేరాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు

## జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్




అనంతపురం **(కదిలించే వార్త) మే 21:** రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు నేరాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. ఈనేపథ్యంలో జిల్లాలోని పలు సమస్యాత్మక గ్రామాలు/కాలనీలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహించి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన చేశారు.అంతేకాకుండా రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల్లోని నిందితులపై ప్రత్యేక నిఘా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాలలో బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయా గ్రామాలలో ప్రజలకు సూచించారు. కర్నాటక మద్యం, నాటు సారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితుల/ పాత కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో పశువుల పాకలు, గడ్డి వాము ప్రాంతాలు, దుకాణాలు, బడ్డీ కొట్లలో క్షుణ్ణంగా తనిఖీలు కొనసాగించారు. అక్రమ మద్యం జోలికెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. పాత కేసుల్లో నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. బెల్టు దుకాణాలు నిర్వహించి మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఆయా గ్రామాలలో హెచ్చరించారు.




# టీడీపీ మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సవితమ్మ






పుట్టపర్తి **(కదిలించే వార్త) మే 21:** పుట్టపర్తి మండలం కప్పలబండ వద్ద జిల్లా టీడీపీ కార్యాలయంలో ఈనెల 24న నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి సవితమ్మ తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ఇతర టీడీపీ నాయకులు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు. మిని మహానాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి జిల్లాలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ

పసపుమయంగా మారిన పుట్టపర్తి

అట్టహాసంగా కొనసాగిన పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ మినీ మహానాడు

పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్దే నా అజెండా





పుట్టపర్తి**(కదిలించే వార్త) మే 21:** నియోజకవర్గంలో 193 చెరువులు నింపి పుట్టపర్తిని హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి నియోజకవర్గ పరిశీలకులు బచ్చల పుల్లయ్య,, బీసీ సెల్ జోన్ 5 కోఆర్డినేటర్ నరసింహులు, 6 మండలాల కన్వీనర్లు, నాయకులు కార్యకర్తలు.

# అక్రమ కేసులపై న్యాయపోరాటం

అడ్డగోలు హామీలిచ్చి ప్రజలను బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సత్తా అనతికాలంలోనే తేలిపోయింది. హామీలు ఇచ్చింది ఎగ్గొట్టడానికే, అధికారం ఎగురవేసుకు పోయేందుకే అని ప్రజలకు తెలిసివచ్చింది. ఇక సీఎం రేవంత్‌రెడ్డి పరిపాలనా సామర్థ్యం గురించి ఎంత తక్కువగా చెప్పుకొంటే అంత మంచిది. ఫలితంగా రాష్ట్రం దివాళా దిశగా అడుగులు వేస్తున్నది. బీఆర్ఎస్ పార్టీ ధర్మబద్ధంగా సర్కారుకు కొంత సమయం ఇచ్చింది. ఆ తర్వాత అడుగడుగునా నిలదీస్తున్నది. హామీల గురించి ప్రశ్నిస్తున్నది. అకృత్యాలను ఎండగడుతున్నది. ఇది సర్కారుకు, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డికి కంటగింపుగా మారింది. గెలుపు మురిపెం మూణ్నాళ్ల ముచ్చటే కావడం, బీఆర్ఎస్ గ్రాఫ్ రోజురోజుకూ పెరిగిపోతుండటం కాంగ్రెస్ పాలకుల కడుపు మంటకు కారణమవుతున్నది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే బీఆర్ఎస్‌దే అధికారం అని విశ్లేషకులు వేస్తున్న అంచనాలతో నిస్పృహ రోజురోజుకూ పెరిగిపోతున్నది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ సర్కారు అడ్డదారుల్లో అక్కసు వెళ్లగక్కుతున్నది. బీఆర్ఎస్ వెనుక ఉక్కు స్తంభంలా నిలిచిన పార్టీ శ్రేణులపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నది. రాష్ట్రంలో శాంతిభద్రతలను గాలికివదిలేసి ఈ రాజకీయ వేధింపుల్లో మాత్రం పోలీసులు అత్యుత్సాహం చూపుతున్నారు. కట్టుతప్పిన పోలీసుల తీరు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. రాజును మించిన రాజభక్తితో 'జీ హుజూర్, జో హుకుమ్' అంటూ అక్రమ అరెస్టులతో రెచ్చిపోతున్నారు. పోలీసులకూ చట్టం వర్తిస్తుందనే కనీస ఇంగితం మరిచి, విధివిధానాలు, వాటిపై కోర్టులు ఇచ్చిన తీర్పులను గాలికి వదిలేసి తప్పుడు సెక్షన్లతో కేసులు బనాయిస్తున్నారు. రేవంత్ మార్క్ ప్రతీకార రాజకీయాల్లో పావులుగా మారుతున్నారు. కార్యకర్తలను, నేతలను దాడులు, అక్రమ అరెస్టులతో నిర్బంధిస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారు. ఏడేండ్ల లోపు శిక్ష పడే కేసుల్లో అరెస్టులు వద్దంటూ ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులు, పోలీసు ఉన్నతాధికారులు జారీచేసిన సర్క్యులర్లు ఉన్నప్పటికీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రాథమిక హక్కులకూ, భావప్రకటనా స్వేచ్ఛకూ సంకెళ్లు వేస్తున్నారు. సర్కారు పెద్దల ప్రాపకం కోసం తమ విద్యుక్త ధర్మాన్ని విస్మరిస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై పదికిపైగా, మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఆరు దాకా తప్పుడు కేసులు పెట్టారు. కూసాలు కదులుతున్నాయనే బెంగతో సర్కారు పెట్టించిన కేసులే ఇవి. ఇంకా కొణతం దిలీప్, మన్నె క్రిషాంక్, అశోక్ రెడ్డి, గౌతం పోతగోని, నల్లబాలుపై శరపరంపరగా కేసులు పెడుతూనే ఉన్నారు. అగ్రనేతలు మొదలుకొని సామాన్య కార్యకర్తల దాకా అందరినీ కేసులకు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇక ఎఫ్ఐఆర్‌లకైతే లెక్కే లేదు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్టుగా తయారైంది కాంగ్రెస్ ప్రజాకంటక పాలన. తమకు అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేసేందుకు వెళ్లేవారిపైనా ఉల్టా ఎఫ్ఐఆర్‌లు, కేసులు పెడుతుండటం వైపరీత్యమే. వీటిలో ఆవగింజంత పసలేదనే సంగతి చిన్న పిల్లాడికైనా తెలిసిపోతుంది. ప్రశ్నించే గొంతుకలను నొక్కడమే వీటి లక్ష్యం. ప్రభుత్వ అభద్రతాభావానికి ఈ కేసుల పరంపర అద్దం పడుతున్నది. లక్షలమంది హాజరైన వరంగల్ సభలో పార్టీ అధినేత కేసీఆర్ పోలీసుల వేధింపులను ప్రత్యేకంగా ప్రస్తావించడం తెలిసిందే. తప్పుడు కేసులు పెడుతున్న ఖాకీలను ఆయన తీవ్రస్థాయిలోనే మందలించారు. పార్టీ శ్రేణులకు, ముఖ్యంగా సోషల్ మీడియా వారియర్స్‌కు పార్టీ లీగల్‌సెల్ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం గమనార్హం. అంతేకాకుండా రాబోయేది మన ప్రభుత్వమే అనడం ఆ భరోసాకు కొసమెరుపు. పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకొనే బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అరాచకానికి అడ్డుకట్ట వేసేందుకు పటిష్ఠమైన వ్యూహంతో ముందుకు కదులుతున్నది. కట్టుతప్పిన ఖాకీలపై న్యాయపోరాటం సాగిస్తున్నది. పోలీసులపైనే ఎదురు కేసులు పెడుతూ చెమటలు పట్టిస్తున్నది. లెక్కాపత్రం లేకుండా కేసులు పెట్టడాన్ని నోటీసులతో ప్రతిఘటిస్తున్నది. గతంలో పోలీసుల అక్రమ వర్తనపై కోర్టులు మొట్టికాయలు వేసిన సందర్భాలు అనేకం మనకు కనిపిస్తాయి. ఆ తీర్పులే అస్త్రాలుగా బీఆర్ఎస్ న్యాయ విభాగం నోటీసులు సంధిస్తున్నది. చట్టానికి తాము అతీతులు కారని పోలీసులకు తెలియజెప్పేందుకు ఎంతదాకా అయినా పోతామని బీఆర్ఎస్ ఘంటాపథంగా చాటుతున్నది. ప్రభుత్వాలు వస్తాయి, పోతాయి. కానీ, పోలీసులు తాము చట్టానికి జవాబుదారులమని తెలుసుకుంటే వారికీ మంచిది, ప్రజలకూ మంచిది.

# ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జూన్ నెల 21 తేదీన లేపాక్షి విద్యాలయమునందు జిల్లా స్థాయిలో నిర్వహించే యోగా దినోత్సవం వేడుకలు విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్





**(కదిలించే వార్త) మే 21:** లేపాక్షి, మే ,21: జూన్ నెల 21 తేదీన లేపాక్షి విద్యాలయమునందు జిల్లా స్థాయిలో నిర్వహించే యోగా దినోత్సవం వేడుకలు విజయవంతం చేయాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం లేపాక్షి మండలంలోని ప్రధాన కేంద్రంలోజూన్ నెల 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించుటకు లేపాక్షి స్థలాల పరిశీలించారు.నంది విగ్రహం, జటా వాయువు, లేపాక్షి గుడి ముందు స్థలాలు, ఆర్టీసీ బస్టాండ్, లేపాక్షి విద్యాలయం పరిశీలించారు. అనంతరం లేపాక్షి విద్యాలయం నందు జూన్ 21వ తేదీన ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి స్థలాన్ని ఎంపిక చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ యోగా మంత్" ఈరోజు నుంచి మొదలైందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతోందన్నారు. యోగాంధ్ర-2025 థీమ్ తో నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రముఖులు, మహిళలు, విద్యార్థినీ విద్యార్థులు, ఇతర రంగాలకు చెందిన వ్యక్తులతో ప్రజలను యోగాకు సన్నద్ధం చేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని యోగాపై నెల రోజుల పాటు రాష్ట్ర నలుమూలలా అవగాహన కూడా కార్యక్రమాలు, యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రజలందరికీ యోగా పట్ల అవగాహన, ఆసక్తి కలిగించే ఉద్దేశంతో ఈ నెలరోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టి అవగాహన ర్యాలీలు, మారథాన్ పరుగు, రంగోలి, విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీల్ను నిర్వహించడం ద్వారా చిట్ట చివరి వ్యక్తి వరకు యోగా చేరేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు మండల, వార్డులలో జరిగే యోగా కార్యక్రమాలకు అసరమైన ట్రైనర్లను ఏర్పాటు చేసామన్నారు. మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం చేయడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. రేపటినుండి లేపాక్షి విద్యాలయం నందు యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి సంబంధిత ఎమ్మార్వో, కళాశాల ప్రిన్సిపల్, ఎంపీడీవో ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకుమునుపు ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేశారు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని హెచ్చరించారు, మందులు ఇచ్చే గది, బాత్రూంలో, ల్యాబ్ టెక్నీషియన్ రూమ్ పరిశీలించారు, ఓపి శాతం పెంచాలని, డాక్టర్ కి సూచించారు, కాన్పులు గది పరిశీలించారు, వైద్య సిబ్బంది అంతా లేపాక్షి కోటర్స్ ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్, ఎమ్మార్వో సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 175 బిలియన్ డాలర్లతో ట్రంప్ 'గోల్డెన్ డోమ్'.. చైనా, రష్యా ఆందోళన..





వాషింగ్టన్: ప్రపంచంలోని పలు దేశాల మధ్య యుద్ధం వాతావరణం కొనసాగుతోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ వార్.. ఇక, ఇటీవల భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన సైనిక ఘర్షణ వంటి పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో, రక్షణ వ్యవస్థల గురించి చాలా చర్చలు జరిగాయి. ఇలాంటి యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఆ దేశానికి కొత్త క్షిపణి రక్షణ వ్యవస్థను రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి 'గోల్డెన్ డోమ్' అని పేరు పెట్టారు. ఈ 'గోల్డెన్ డోమ్' కోసం ఏకంగా దాదాపు రూ.15 వేల కోట్లకు పైగా( 175 బిలియన్ డాలర్లు)ఖర్చు చేస్తామని వెల్లడించారు. వివరాల ప్రకారం.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా కోసం కొత్త క్షిపణి రక్షణ వ్యవస్థను నిర్మించేందుకు ప్లాన్ చేస్తున్నారు. అమెరికాను క్షిపణి దాడుల నుంచి రక్షించుకోవడానికి మూడేళ్లలోనే 'గోల్డెన్ డోమ్'ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతానికి 25 బిలియన్ డాలర్ల ప్రారంభ నిధులు కేటాయిస్తున్నామని, అంతిమంగా 175 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తామని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజల కోసం రక్షణ కవచాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పుకొచ్చారు. అత్యంత సాంకేతికతతో కూడిన మిస్సైల్ డిఫెన్స్ షీల్డ్ ఏర్పాటు చేస్తాం. ఈ ప్రాజెక్ట్ ను ఆమోదిస్తున్నందుకు సంతోషంగా ఉందని ట్రంప్ తెలిపారు. గోల్డెన్ డోమ్ అందుబాటులోకి వచ్చాక ప్రపంచం అవతలి నుంచి అమెరికాపై క్షిపణి దాడులు చేసినా ఇది తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. స్పేస్ నుంచి దాడులు చేసినా అమెరికాకు ఏమీ కాదన్నారు. మన దేశం విజయంలో.. మనం భూమి మీద నివసించాలంటే ఇలాంటివి అవసరం అని ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ స్పేస్ ఫోర్స్ జనరల్ మైఖేల్ గుట్లీన్ నాయకత్వంలో గోల్డెన్ డోమ్ నిర్మాణం జరుగుతుందని ట్రంప్ పేర్కొన్నారు. దీని నిర్మాణంలో భాగం కావడానికి కెనడా సైతం ఆసక్తిని చూపినట్లు తెలిపారు. డోమ్ నిర్మాణానికి 175 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని ట్రంప్ పేర్కొన్నప్పటికీ.. దీనికి 542 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుండొచ్చని కాంగ్రెస్ బడ్జెట్ ఆఫీస్ అంచనా వేసింది. పెంటగాన్ చీఫ్ పీట్ హెగ్సేత్ మీడియాతో మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా దేశాన్ని క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణులు, హైపర్‌సోనిక్ క్షిపణులు, డ్రోన్‌లు, అణు దాడుల నుంచి రక్షించడమే లక్ష్యంగా దీని ఏర్పాటుకు వేగవంతమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

### చైనా, రష్యా ఆందోళన..

ఇక, ఇప్పటికే ఇజ్రాయెల్.. ఐరన్ డోమ్ వ్యవస్థను 2011 నుంచి ఉపయోగిస్తోంది. ప్రత్యర్థుల క్షిపణులు దూసుకొచ్చినా.. ఉక్కు కవచంలా వాటిని అడ్డుకునేందుకు టెల్‌అవీవ్ ఈ డోమ్‌ను ఉపయోగిస్తుంది. దీని నిర్మాణానికి అమెరికా పూర్తిగా సాయం చేసింది. దీంతో అటువంటి గోల్డెన్ డోమ్‌ను అభివృద్ధి చేసుకునేందుకు అమెరికా సైతం సిద్ధమయ్యింది. అయితే, ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై చైనా, రష్యా దేశాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ విధానం వల్ల అంతరిక్షం యుద్ధభూమిగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నాయి. ప్రపంచంలో అస్థిర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశాయి.

# పర్సంటేజీల పాలన



రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఇటీవల చేసిన వ్యాఖ్యలతో కాంగ్రెస్ ప్రభుత్వ పర్సంటేజీల బాగోతం, కమీషన్ల దందా బట్టబయలైంది. ఈ అవినీతి కారణంగానే ఏడాదిన్నరకే ఖజానా ఖాళీ అయి సంక్షేమ పథకాలు నిలిచిపోయాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, పింఛన్ల పెంపు, కేసీఆర్ కిట్ సహా పల్లెల్లో అభివృద్ధి పనులు, ఆఖరికి గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల నిర్వహణ కూడా సజావుగా సాగలేని దుస్థితి దాపురించింది. సరిగ్గా ఏడాదిన్నర కిందట ఈ పనులన్నీ జరుగుతూ, పథకాలన్నీ ప్రజలకు సకాలంలో అందుతుండేవి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అన్నీ ఆగిపోయాయి. అందుకు, ఆ పార్టీ అవినీతి కారణం కాదా? రాష్ట్రంలో పదేండ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నమిలితే ఆలస్యమవుతుందని నమలకుండానే రాష్ట్ర ప్రజల సొమ్మును మింగేస్తున్నది. రాష్ట్రాన్ని కేవలం 16 నెలలు పాలించిన తర్వాత స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పరువు తీసేలా వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో మన రాష్ట్రం పరిస్థితి బాగా లేదు. ఎక్కడా ఒక్క రూపాయి అప్పు పుట్టడం లేదు. ఎవ్వరూ మనల్ని నమ్మటం లేదు. బ్యాంకర్లను కలవడానికి పోతే దొంగను చూసినట్టు చూస్తున్నారు. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లా చూస్తున్నారు' అని ఆయన ప్రకటించటమే ఇందుకు నిదర్శనం. ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి జరుగని శాఖనే లేదు. పౌరసరఫరాల శాఖలో అవినీతి జరిగిన సంగతి రాష్ట్రంలోని ఏ చిన్న రైస్‌మిల్లర్‌ను అడిగినా పూసగుచ్చినట్టు చెప్తారు. అమృత్ టెండర్ల అవినీతి బాగోతంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి అన్ని సాక్ష్యాధారాలతో సహా ఇప్పటికే ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్రంలో పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందంటే%ా% సామాన్య ప్రజలు, అధికారులతో నిత్యం కిటకిటలాడాల్సిన సచివాలయం, మంత్రుల ఆఫీసులు బోసిపోతున్నాయి. కానీ, మంత్రులు, ఎమ్మెల్యేల సెటిల్‌మెంట్ల కోసం ఏర్పాటుచేసిన ప్రైవేట్ ఆఫీసులు మాత్రం నిత్యం పైరవీకారులతో కిటకిటలాడుతున్నాయి. ఒకవైపు స్వయంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి కార్యాలయం ముందే కాంట్రాక్టర్లు తాము 20, 30 శాతం కమీషన్ చెల్లించుకోలేమని ధర్నా చేసే దుస్థితి రాష్ట్రంలో దాపురించింది. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో భూ కొనుగోలు, అమ్మకాలు జరిగితే చాలు, గజాల చొప్పున కమీషన్ వసూలు చేస్తూ రియల్ ఎస్టేట్ రెండు కాళ్లు ఇప్పటికే విరిచి కూర్చోబెట్టారు. రాష్ట్ర స్థాయిలోనే ఇలా జరుగుతున్నదంటే గ్రామ, మండల స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో జరుగుతున్న అవినీతి ఎంతనో ఊహించుకోవచ్చు. ఆఖరికి పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందంటే రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్లు, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలంటే సెటిల్‌మెంట్‌కు రండి అంటూ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలను స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా పిలుపునిచ్చే స్థాయికి దిగజారింది. అందుకే, స్వయంగా వరంగల్‌కు చెందిన మంత్రి కొండా సురేఖ 'మామూలుగా మంత్రుల దగ్గరికి ఫైల్స్ వచ్చినప్పుడు డబ్బులు తీసుకొని క్లియరెన్స్‌లు ఇస్తుంటారు' అంటూ బహిరంగ సభలో బట్టబయలుచేశారు. అయినా ఆమె మీద ఇప్పటికీ కనీస చర్యలు లేవు. సురేఖ మంత్రులందరినీ ఉద్దేశించి అన్నప్పటికీ ఏ మంత్రి కూడా ఆమె వ్యాఖ్యలను ఖండించలేదు. అందుకే, అందరూ తేలు కుట్టిన దొంగల్లా మౌనం వహిస్తున్నారు. రాష్ట్రంలో ఇంత అవినీతి జరుగుతున్నా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ తమ ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట కూడా అనటం లేదు. ఎందుకంటే, తెలంగాణ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఒక ఏటీఎం వంటిది. దేశంలో ఎప్పుడు, ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణ ప్రజల సొమ్ము అక్కడికి వెళ్లాల్సిందే. మార్పు కోరి కాంగ్రెస్‌కు పట్టం కడితే ఆ పార్టీలో ఇంత మతలబు జరుగుతున్నదా అన్న ఆవేదన ప్రజల్లో వ్యక్తమవుతున్నది. కాబట్టి ప్రజలు సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టక మానరు.

# ఆడలేక మద్దెల ఓడు




ఈ సామెత కాంగ్రెస్ పార్టీకి అచ్చుగుద్దినట్టు సరిపోతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన. అధికార పగ్గాలు చేపట్టిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్, 500 రోజులు దాటినా అమలుచేయడం లేదు. ఎన్నికల రేసులో ఉండేందుకు ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించామని తేల్చిచెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలకు నో గ్యారెంటీ బోర్డు పెట్టేశారు. ఎన్నికల వేళ ఇబ్బడిముబ్బడిగా హామీలు గుప్పించడం, అధికారంలోకి వచ్చాకవాటిని విస్మరించడం కాంగ్రెస్‌కు వెన్నతో పెట్టిన విద్య. 6 గ్యారెంటీలతోపాటు డిక్లరేషన్లను గాలికొదిలేయడంతో రేవంత్ సర్కార్ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నది. కాంగ్రెస్‌ను ఎందుకు గెలిపించామా? అని ప్రజలు నేడు పశ్చాత్తాపం చెందుతున్నారు. గద్దెనెక్కి 500 రోజులు దాటుతున్నా కాంగ్రెస్ సర్కారుకు ఇంకా పద్దుల లెక్కలు తేలడం లేదు. రైతులు, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు, నిరుద్యోగులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలు వారంటీ లేని గ్యారెంటీల కోసం కండ్లు కాయలు కాచేలా ఎదురుచూసి, ఆశలు వదులుకున్నారు. ఈ ఐదు వందల రోజుల కాంగ్రెస్ పాలనలో ఒకటీ, అరా తప్ప అన్ని వాగ్దానాలు కాగితాలకే పరిమితమయ్యాయి. రైతు భరోసా నుంచి మహాలక్ష్మి వరకు, చేయూత నుంచి యువవికాసం వరకు ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలు కాలేదు. అరకొరగా అమలైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం బస్సుల సంఖ్య, ట్రిప్పులను కుదించడంతో ముక్కుతూ మూలుగుతూ సాగుతున్నది. మహిళలకు నెలనెలా ఇస్తామన్న రూ.2,500లకు అతీగతీ లేదు. రూ.500కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్తు కొంతమందికే వర్తిస్తున్నది. ఎకరానికి ఏటా రూ.15 వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వకపోగా, రైతుబంధును బంద్ పెట్టారు. వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న రూ.12,000 ఇవ్వలేదు. వరికి రూ.500 బోనస్‌ను సన్నవడ్లతో సరిపెట్టారు. ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5 లక్షల సాయం, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, నెలకు రూ.4,000 పింఛన్ వంటి హామీలు ఒక్క అడుగు ముందుకుపడలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ వాగ్దానాలను నమ్మి మోసపోయామనే అంతర్మథనం ప్రజల్లో ప్రారంభమైంది. మరోవైపు రజతోత్సవ సభలో కేసీఆర్ ఇచ్చిన స్ఫూర్తి బీఆర్ఎస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నది. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని, చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ స్వరాష్ట్రాన్ని సాధించిన వైనాన్ని, అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని పొదరిల్లులాగా తీర్చిదిద్దిన విధానాన్ని ప్రజలు మననం చేసుకుంటున్నారు. మరో ప్రజా పోరాటానికి సిద్ధంగా ఉండాలన్న కేసీఆర్ పిలుపుతో ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ వైఫల్యాలను క్షేత్రస్థాయిలో ఎండగడుతూ ప్రజలతో మమేకమవుతున్నారు. తమ బతుకులు బాగుపడాలన్నా, తెలంగాణ అభివృద్ధి చెందాలన్నా కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అనే భావనలో ప్రజలున్నారు. అందుకే మళ్లీ కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల కలలు ఫలించాలని ఆశిద్దాం.

# కొత్త సవాళ్లంటే ఇష్టం..

**జైపూర్‌లోని ఒక హెూటల్‌లోని స్పాలో రిసెప్షనిస్టుగా వృత్తి జీవితాన్ని ఆరంభించి.. అంచలంచెలుగా ఎదుగుతూ**





దేశవ్యాప్తంగా 75 'మేఘావి' వెల్‌నెస్ సెంటర్లను నెలకొల్పిన వాణిజ్యవేత్త మేఘన. వాటిద్వారా సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. చిన్నప్పుడు లైంగిక వేధింపుల బాధితురాలైన మేఘన తాజాగా తన జీవిత కథ ఆధారంగా 'ది రైజ్ ఆఫ్ శక్తి' అనే పుస్తకాన్ని కూడా రచించారు. ఈ నేపథ్యంలో తన జీవిత, వృత్తి ప్రస్థానాలలో ఎదురైన సవాళ్లను, వాటిని ఎదుర్కొన్న తీరును 'నవ్య'తో పంచుకున్నారు. "మాది రాజస్థాన్‌లోని జైపూర్. మధ్యతరగతి ఉమ్మడి కుటుంబం. బాబాయ్‌లు, పిన్నిలు, అక్కలు, అన్నలతో ఇల్లంతా ఎప్పుడూ కళకళలాడుతూ ఉండేది. మా ఇల్లు చిన్నగానే ఉండేది... కానీ ఇంటి వెనక పెద్ద గార్డెన్ ఉండేది. దాంతో పిల్లలందరం ఎప్పుడు చూసిన చెట్ల మీద ఆడుకుంటూ ఉండేవాళ్లం. చిన్నప్పటి నుంచి నాకు చదువు అంటే చాలా ఇష్టం. అమ్మ, నాన్న కూడా ఆ ఇష్టాన్ని గుర్తించారు. జైపూర్‌లో ఒక ప్రముఖ స్కూల్లో జాయిన్ చేశారు. మా ఇంట్లో అలాంటి ఇంగ్లీషు మీడియం స్కూలుకు వెళ్లిన తొలి అమ్మాయిని నేనే! నా దురదృష్టమేమిటంటే- నాకు ఏడేళ్లు వచ్చేసరికి అమ్మ, నాన్న విడిపోయారు. నాన్నతో పాటు నేను ఉమ్మడి కుటుంబంలో ఉండిపోయాను. 1970, 80 దశకాలలో రాజస్థాన్‌లోని అనేక ప్రాంతాల్లో మహిళలకు అంత స్వేచ్ఛ ఉండేది కాదు. ఇంటి పనంతా అమ్మాయిలే చేయాల్సి వచ్చేది. మా ఇంట్లోని అమ్మాయిల్లో నేనే పెద్ద కాబట్టి వంటపని బాధ్యత నామీద పడింది. 13 ఏళ్ల వయస్సు వచ్చేనాటికి- ఇంట్లో ఉన్నవారందరికీ నేను వండాల్సి వచ్చేది.

### అదంతా ఒక పీడకల...

ఇక్కడ ఇంకో విషయాన్ని కూడా చెప్పాలి. మా ఇంటి పక్కనే ఇద్దరు అమ్మాయిలు ఉండేవారు. నేను వాళ్లింటికి ఆడుకోవటానికి వెళ్లేదాన్ని. నా స్నేహితురాళ్ల నాన్న నన్ను తాకరాని చోట్ల తాకుతూ ఉండేవాడు. అసభ్యకరమైన చేష్టలు చేస్తూ ఉండేవాడు. ఎవరితో చెప్పాలో కూడా తెలియని అమాయకత్వం నాది. ఈ లైంగిక వేధింపులు సుమారు ఏడేళ్ల పాటు సాగాయి. ఇప్పుడు ఒక్కసారి వెనక్కి తిరిగి చూస్తే- అదంతా ఒక పీడకలలా అనిపిస్తుంది. బాల్యంలో జరిగిన అవాంఛనీయమైన సంఘటనలు మనస్సులో ముద్రపడిపోతాయి. అప్పుడే కాదు... ఇప్పుడు కూడా మన సమాజంలో ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉంటాయి. అందుకే తల్లితండ్రులు... ముఖ్యంగా తల్లులు తమ అమ్మాయిల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వారికి 'గుడ్ టచ్...బ్యాడ్ టచ్'ల గురించి చెప్పాలి. అనుకోని సంఘటనలు ఎదురయితే- ఎలా ఎదుర్కోవాలో శిక్షణ ఇప్పించాలి. సాధారణంగా ఇలాంటి విషయాల గురించి ఎక్కువగా ఎవరు మాట్లాడరు. కానీ ఎవరో ఒకరు ముందుకు వచ్చి మాట్లాడితే తప్ప - ఈ తరహా సమస్యలకు పరిష్కారం గురించి సమాజం ఆలోచించదు. అందుకే ఆ అనుభవాలను నా ఆత్మకథలో రాశాను. కొన్ని పాడ్‌కాస్టలలో కూడా మాట్లాడాను.

### స్ఫూర్తి వీరే...

తమకు ఎదురయిన అవాంతరాలను ఎదుర్కొని నిలబడే మహిళలంటే నాకు చిన్నప్పటి నుంచి చాలా గౌరవం. వాళ్లనే స్ఫూర్తిగా భావించేదాన్ని. జైపూర్ రాణి సాహిబా గాయత్రీ దేవి నెలకొల్పిన మహిళా పాఠశాలలోనే నేను చదువుకొన్నా. మనకు స్వాతంత్ర్యం రాకముందే మహిళలకు సాధికారత అవసరమని భావించి నెలకొల్పిన పాఠశాల అది. ఆమె ఫోటో చూసినప్పుడల్లా నాలో కొత్త శక్తి వచ్చేది. అలాంటి మరో వ్యక్తి ఇందిరా గాంధీ. నాన్నకు ఇందిరాగాంధీ అంటే ఇష్టం. ప్రధానిగా ఆమె చేసిన పనులన్నీ కథలు కథలు చెబుతూ ఉండేవాడు. పురుషులతో నిండిపోయిన రాజకీయాల్లో ఆమె తనదైన ముద్ర వేయగలగటం చాలా ఆశ్చర్యంగా అనిపించేది. వీరిద్దరితో పాటుగా మా చుట్టూ పక్కలే నివసించే అనేకమంది మహిళలు చాలా గొప్పగా అనిపించేవారు. వీరు పెద్ద పెద్ద పనులు చేయకపోవచ్చు. కానీ తమకు ఎదురయిన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేవారు. నాకు కూడా వాళ్ల మాదిరిగానే జీవించాలని ఉండేది. కానీ కొన్ని పరిస్థితుల వల్ల 18 ఏళ్ల వయస్సులో ఇల్లు వదిలి బయటకు వచ్చేశాను. ఒక స్కూల్లో టీచర్‌గా చేరాను. ఆ రోజుల్లో ఇల్లు గడవాలంటే నెలకు రూ.4 వేలు ఖర్చు అయ్యేది. వేసవి సెలవుల్లో మాకు జీతాలు ఉండేవి కావు. ఏదో ఒక పని చేయకపోతే రోజు గడవదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక రోజు ఓ స్నేహితురాలు ఒబెరాయ్ హెూటల్‌లో రిసెప్షనిస్ట్ ఉద్యోగం ఉందని చెప్పింది. వాస్తవానికి నా చిన్నప్పటి నుంచి ఎప్పుడూ పెద్ద హెూటల్‌కు వెళ్లి ఎరగను. బయట తినటం అసలు ఉండేది కాదు. హెూటల్‌లో ఉద్యోగం అంటే మొదట్లో చాలా భయం వేసింది. ఇంటర్వ్యూకి వెళ్లకూడదనుకున్నా. కానీ జీతం రాకపోతే పస్తులు ఉండాల్సిన పరిస్థితి. పెద్ద హెూటల్‌లో ఉద్యోగం వస్తే జీతం క్రమం తప్పకుండా ఇస్తారనుకున్నా. ఇంటర్వ్యూకి వెళ్లా. ఇంగ్లీషు మాట్లాడగలను కాబట్టి నన్ను ఎంపిక చేసుకున్నారు. వాళ్ల స్పాలోని ఫ్రంట్ ఆఫీసలో ట్రైనీగా చేర్చుకున్నారు. నెలకు నాలుగు వేలు జీతం. ఆ ఉద్యోగమే నా జీవితాన్ని మలుపు తిప్పింది.

### అంచలంచెలుగా ఎదుగుతూ...

ఉద్యోగంలో చేరిన కొత్తల్లో నాకు కొన్ని లక్ష్యాలు ఉండేవి. సగంలో మానేసిన డిగ్రీ పూర్తి చేయటం మొదటిది. ఆ తర్వాత ఇంకో మంచి ఉద్యోగం చూసుకొని మారిపోవటం రెండోది. పెళ్లి చేసుకొని... భర్త, పిల్లలతో ఆనందంగా జీవించటం మూడోది. మొదటి మూడు నాలుగేళ్లు ఈ లక్ష్యాల కోసమే పనిచేశాను. ఆ తర్వాత నాకు ఆ ఉద్యోగం నచ్చటం మొదలయింది. ఒక స్పాను ఎలా నడపాలి, దానిలో ఎలాంటి వస్తువులు ఉండాలి, కస్టమర్లకు ఎలాంటి సేవలు అందించాలి? అనే విషయాలు నాకు తెలియకుండానే నేర్చేసుకున్నాను. కొత్త కొత్త ఆవిష్కరణలు చేసేదాన్ని. ఆ తరువాత ఒబెరాయ్ నుంచి మరొక హెూటల్‌కి మారా. ఇలా అతి తక్కువ కాలంలోనే ఒక పెద్ద గ్రూప్‌నకు డైరక్టర్ ఫర్ ఆపరేషన్స్‌గా ఎదిగా. ఆ స్థాయికి చేరుకున్న తర్వాత- హెూటల్ పరిశ్రమలో నేను చేయగలిగింది ఏమి లేదనిపించింది. కొత్త సవాళ్లు కావాలనిపించింది. అలా ప్రారంభమయిందే 'మేఘావి వెల్‌నెస్ సెంటర్'.

### ఆ అపోహ చాలామందిలో ఉంది...

ఒకే ఒక బ్రాంచ్‌తో ప్రారంభమయిన 'మేఘావి'కి ప్రస్తుతం 75 సెంటర్లు ఉన్నాయి. త్వరలోనే ముంబాయి ఎయిర్‌పోర్టులో మా బ్రాంచ్‌ను ప్రారంభిస్తున్నాం. వీటిలో దేని నిర్వహణనూ ఇతరులకు ఇవ్వలేదు. అన్నింటినీ మేమే దగ్గరుండి చూసుకుంటాం. ఇక్కడ ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. వెల్‌నెస్ సెంటర్ అంటే కేవలం మసాజ్‌లు మాత్రమే చేస్తారనే అపోహ చాలామందిలో ఉంది. అలసిపోయిన దేహానికి, మనస్సుకు సాంత్వన చేకూర్చేదే వెల్‌నెస్ సెంటర్. అలా సాంత్వన చేకూర్చడానికి అంతర్జాతీయంగా అనేక రకాల అత్యాధునిక సాంకేతిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. వాటి ద్వారా ఫలితాలు త్వరగా లభిస్తాయి. వీటిని మా సెంటర్ల ద్వారా మన దేశంలో కూడా అందుబాటులోకి తీసుకువస్తున్నాం.. నా ఈ ప్రయాణంలో అనేకమంది సహకరించారు. వారి నుంచి అనేక కొత్త విషయాలు నేర్చుకున్నాను. నాకు ఎంతో అభిమానాన్ని పంచి ఇచ్చిన సమాజానికి తిరిగి ఇవ్వటానికి అనేక రకాలుగా నా వంతు కృషి చేస్తున్నా. ముఖ్యంగా చిన్నపిల్లలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిపి పనిచేస్తున్నా. అందరూ కలిసి కృషిచేస్తే ఈ సమస్యను తరిమివేయవచ్చని భావిస్తున్నా."

# తాలింపు నుంచి తండూరి దాకా...



**"తాలితం భృష్టకం స్విన్నం శుష్కం**
**బహురసం స్మృతమ్**
**తాందూరం వంటితం చైవం శూల్యం చ పుటపాకస్య .."**

పాకశాస్త్ర గ్రంథాల్లో వంటకాలకు తాలితం, భృష్టకం, స్విన్నం, శుష్కం, బహురసం, తందూరు, వంటితం, శూల్యం, పుటపాకం ఇలా అనేక పద్ధతులున్నాయి. ఇప్పుడు వాటి పేర్లను ఒకసారి గుర్తుచేసుకుందాం. తాలితం (ఫ్రైయింగ్): ఇది మూడు రకాలుగా ఉంటుంది: షాలో ఫ్రై: కొద్దిగా నూనె వేసి తాలింపు గింజలు వేగించటం. ఆరోగ్యానికి మేలు చేస్తుంది. డీప్ ఫ్రై: సమోసాలు, వడలు, పూరీల్లాంటివి ఎక్కువ నూనెలో వేగించటం. దీనివలన ఫ్రీరాడికల్స్, ఫ్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఆ వంటకంలో చేరతాయి. ఆరోగ్యానికి హాని. పాన్ ఫ్రై: అట్లు, దోసెలు వంటివి పెనం మీద కొద్దిగా నూనె వేసి కాల్చడం. నూనె పరిమితంగా వాడితే ఆరోగ్యకరం. భృష్టకం (డ్రై రోస్టింగ్): నెయ్యి/నూనె లేకుండా భాండీలో వేగించటం భృష్టకం.

### ఇది రెండు రకాలు:

డ్రై రోస్టింగ్: నూనె లేకుండా వేరుశనగలు, జీలకర్ర లాంటి గింజల్ని లేదా అధాన్యాన్ని భాండీలో వేగించటం. టోస్టింగ్: బ్రెడ్, ఉల్లిపాయ ముక్కల్లాంటివి కొద్దిగా కాల్చడం. ఇది తేలికగా అరిగేలా చేస్తుంది. స్విన్నం (బాయిలింగ్/స్టీమింగ్): తగినన్ని నీళ్లు పోసి తక్కువ ఉష్ణోగ్రత వద్ద వండటం స్విన్నం. ఉదా: గంజివార్చిన అన్నం. ఇది ఆహారాన్ని అరిగేలా చేస్తుంది. స్టీమింగ్: ఇడ్లీ, కుడుముల వంటివి నీటి ఆవిరితో వండటం. పోషకాలు పదిలంగా ఉంటాయి శుష్కం (స్టిర్ ఫ్రైయింగ్): చాలా కొద్దిగా నూనె వేసి, తరిగిన కూరగాయలు వేసి మూతపెట్టి సన్నమంట మీద ఉమ్మగిలపెట్టడం. ఆరోగ్యకరమైన విధానం ఇది. బహురసం (సిమ్మరింగ్): ఎక్కువ నీళ్లలో ఎక్కువ కూరగాయముక్కలు లేదా మాంసం వేసి ఉడికించిన పులుసు లాంటివి! ఇది ఆరోగ్యకర విధానం. పాలలో బియ్యం వేసి పరమాన్నం కాయటాన్ని 'పోచింగ్' అంటారు. కూరగాయల ముక్కల్లో చింతపండు రసం పోసి పులుసుకూర ఉడికించటాన్ని 'స్ట్యూయింగ్' అంటారు. తందూరం: ఈ పేరు పర్షియన్ మూలాల్లోంచి వచ్చిందని చెప్తారు. కానీ, సంస్కృతంలో తండకః అంటే, తులసి కోటలాంటి చిన్న స్తంభాకృతి అని! ఈ ఆకారంలోని పొయ్యిలో మంట మీద నాన్, రోటీలను కాల్చే విధానాన్ని తందూరం అని పిలిచి ఉండవచ్చు. ఈ పద్ధతిలో వండినవి తేలికగా అరుగుతాయి. వంటితం (బ్రైజింగ్): కొద్దిగా నూనె వేసి సన్నసెగన బెండకాయ వేపుడు, చేమదుంపల వేపుడు లాంటివి వేగించే ప్రక్రియ. శూల్యం (బార్బెక్యూ): శూలానికి లేదా కడ్డీకి మాంసం ముక్కల్ని గుచ్చి మంట మీద కాల్చటం. ఇది బార్బెక్యూ వంట పద్ధతి. ఆదిమ వ వా న వు డ ం అనుసరించిన విధానం ఇది!



మాంసం తేలికగా అరుగుతుంది. దీన్ని బిబిక్యూ అని, బాబీ అని ముద్దుగా పిలుస్తున్నారిప్పుడు. పుటపాకం (పిట్ బార్బెక్యూ): భూమిలో గుంట తీసి వంటపదార్థాలను కాల్చే విధానం పిత్తలకుండు పద్ధతి. ఇన్ని పద్ధతులున్న సంస్కృతిలో ఈ వంటకాలన్నింటికీ తగిన పేర్లు ఉన్నాయి. ఈ పదాలు తిరిగి మన వంటింట్లోకి రావాలంటే వాటి గురించిన అవగాహన అవసరం. డీప్ ఫ్రై, గ్రిల్లింగ్, బేకింగ్ అన్నవే కాదు, తాలితం, స్విన్నం, భృష్టకం కూడా మన ఆహార కథను చెబుతున్నాయి!

**- డా. జి వి పూర్ణచందు, 94401 72642**

### ఆలూ టిక్కా పిజ్జా

కావలసిన పదార్థాలు: ఆలూ (ఉడికించి, మెత్తగా చేసింది)- రెండు, మొక్కజొన్న పిండి -పావు స్పూను, మిరియాల పొడి - పావు స్పూను, చిల్లీ ఫ్లేక్స్ - స్పూను, పిజ్జా సాస్- రెండు స్పూన్లు, ఉల్లి, టమాటా - అర కప్పు, క్యాప్సికమ్ - అర కప్పు, స్వీట్ కార్న్ - పావు కప్పు, ఛీజ్ - స్పూను, ఉప్పు, నూనె - తగినంత. తయారుచేసే విధానం: ఓ పెద్ద గిన్నెలో ఆలూ, మొక్కజొన్న పిండి, అర స్పూను చిల్లీ ఫ్లేక్స్, మిరియాల పొడి వేసి అన్నీ బాగా కలపాలి. చేతులకి కాస్త నూనె పూసుకుని మెత్తగా చేసిన ఆలూను ముద్దలుగా చేసుకుని అరచేయి అంత సైజ్‌లో చిన్న రొట్టెలా వత్తుకోవాలి. ఈ రొట్టెలన్నింటినీ నూనెలో అటూఇటూ దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక్కోదాని మీద పిజ్జా సాస్‌ను పూసి, ఉల్లి, క్యాప్సికమ్, టమాటా, స్వీట్‌కార్న్, చిల్లీ ఫ్లేక్స్ వేసి పెనం మీద రెండు నిమిషాలపాటు వేడిచేస్తే ఆలూ టిక్కా పిజ్జా రెడీ.

కావలసిన పదార్థాలు: కీరా - ఒకటి, కరివేపాకు - ఎనిమిది ఆకులు, పుదీనా - ఎనిమిది ఆకులు, పచ్చి లేదా ఎండు ఉసిరి- ఒకటి, రాతి ఉప్పు- కొంచెం, నీళ్లు - గ్లాసు, జీలకర్ర - పావు స్పూను. తయారుచేసే విధానం: కీరాను ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఈ ముక్కలతో పాటు అన్ని పదార్థాలను కలిపి స్మూతీ చేసుకోవాలి. గ్లాసు నీళ్లను జతచేసి మిక్సీలో వేసి, వడగడితే కీరా- కరివేపాకు జ్యూస్ సిద్ధం. మండే ఎండలలో చక్కని ఉపశమనం ఇది.

# జిలేబీ పేరులో ట్విస్ట్..

జిలేబీలు - ఇమ్మర్తులు



కితాబ్ అల్ - తబిఖ్ (10వ శతాబ్ది), నియామత్ - నామా (13వ శతాబ్ది) వంటి గ్రంథాల్లో 'జలాబియా' అనే మిఠాయి ప్రస్తావన ఉంది. ఈ వంటకాన్ని గోధుమ పిండి, కోడిగుడ్లు, పాలు కలిపిన పిండితో పునుగులు వేగించి పంచదార పాకంలో ముంచి తయారు చేసేవారు. ఈ జలాబియా మనదేశానికి వచ్చేసరికే దక్షిణాదిలో ఇమ్మర్తి అనే వంటకం ఉంది! ఇమ్మర్తిని రెండు రకాలుగా చేసేవారు. దూదిలా రుబ్బిన మినప్పిండిని జంతికల మాదిరిగా వత్తి నూనెలో వేగించి, పాకంలో ముంచిన ఇమ్మర్తులు ఒకరకం కాగా, గోధుమపిండి, పెరుగు, నెయ్యి కలిపి జంతికలు వండి పాకంలో ముంచిన ఇమ్మర్తులు మరోరకం. ఆయుర్వేద గ్రంథాలు ఈ ఇమ్మర్తిని కుండలిని అని పేర్కొన్నాయి. జలాబియా ప్రాచుర్యంలోకి రావటంతో గోధుమపిండితో చేసిన ఇమ్మర్తిని 'జలేబీ' అని భారతీయులు పిల్చుకున్నారు. నిజానికి పర్షియన్ల జలాబియాకీ, భారతీయ జలేబీకీ తయారీలో గానీ, రంగు, రుచి, వాసన, ఆకారంలో గానీ అసలు పోలికే లేదు. అయినా, ఆహార చరిత్రకారులు జలేబీ పర్షియన్ల నుండే వచ్చిందని రాశారు. పేరు మాత్రమే స్వీకరించారు గానీ వంటకం మూలాలు పూర్తిగా భారతీయమైనవే! ఈ జలేబీ తెలుగువాళ్ల నోట జిలేబీగా మారింది. మహమ్మదీయుల పాలనలో మన భక్ష్యాలకు ప్రభువుల పేర్లు పెట్టడం పరిపాటిగా ఉండేది. మినప్పిండితో చేసిన ఇమ్మర్తిని తెలుగువాళ్లు జహంగీరు పేరుతో 'జాంగరీ' అన్నారు. ఉత్తరాదివాళ్లు జాంగరీని 'ఉరద్ కీ జలేబీ' అనే పిలుస్తారు నేటికీ! అక్బర్ పాదుషా పేరుతో ఏర్పడిన 'బాదుషా' కూడా అలాంటిదే! 1856 - 62లో బ్రిటీష్ గవర్నర్ జనరల్ చార్లెస్ కానింగ్ భార్య పేరుతో బెంగాలీలు ఒక స్వీటుకి 'లేడీకెనీ' అనే పేరు పెట్టారు. అందువల్ల, ఇమ్మర్తి / కుండలిని వంటకాన్ని 'జలేబీ'గా పిలవడంలో ఆశ్చర్యం లేదు. జిలేబీ పిండిని తయారు చేసేటప్పుడు గోధుమపిండిలో సగం పుల్లపెరుగు, పెరుగులో సగం నెయ్యి కలిపి బాగా నానబెడతారు. పెరుగులోని మంచి బ్యాక్టీరియా వలన ఇది ప్రోబయాటిక్‌గా మారుతుంది. అయితే, వేడి నూనెలో వేయించేసరికి ఈ బ్యాక్టీరియా నశించినా, పెరుగువల్ల వచ్చే క్యాల్షియంలాంటి పోషకాలు మాత్రం జిలేబీలో మిగిలిపోతాయి. జిలేబీని పెరుగుతో తింటే కోల్పోయిన ప్రోబయాటిక్ గుణాలు సంపూర్ణంగా అందు తాయి. అమీబియాసిస్, అతిసారం, కలరా, అసిడిటీ వంటి సమస్యలకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. జిలేబీని ఉత్తరాది ప్రజలు ఉదయాన్నే పెరుగుతో తినడం శాస్త్రీయమే! జిలేబీని నూనెలో వేగించేటప్పుడు పెరుగులోని అమైనో యాసిడ్లు, గోధుమ పిండిలోని చక్కెర పదార్థాలు పరస్పరం రసాయన చర్య (మైలార్డ్ రియాక్షన్)కు లోనై జిలేబీ కాషాయ రంగులోకి మారుతుంది, కర కరగా అవుతాయి. వేడి పాకంలో ముంచిన తరువాత కూడా ఈ రియాక్షన్ కొనసాగుతుంది. అందుకే, జిలేబీని తగినంత రంగు రాగానే తీసేయాలి. మరీ నల్లగా మాడితే ఎక్రిలమైడ్ అనే హానికర రసాయనం ఉత్పత్తి అవుతుంది. ఉత్తరాదిలో నల్లగా మాడిన జిలేబీని 'కాలా జిలేబీ' అంటారు. ఇది హానికరమైన వంటకమే! ఆయుర్వేద గ్రంథాల్లో జిలేబీ గురించి ఇలా ఉంది - "ఏషా కుండలినీ నామ్నా పుష్టికాంతి బలప్రదా ధాతువృద్ధి కరీ వృష్యా రుచ్యా చక్షి ప్రతర్పణి" అని. జిలేబీ శరీరానికి పుష్టినిస్తుంది, కాంతిమంతం చేస్తుంది. బలం ఇస్తుంది. ధాతువుల్ని (టిష్యూలను) పెంచుతుంది, రుచిని కలిగిస్తుంది. తర్పణి అంటే కొంచెం తింటే చాలు, సంతృప్తి కలుగుతుంది. సాధారణంగా చక్కెర లేదా బెల్లంతో తీగ పాకం తయారు చేస్తారు. బెల్లం పాకం కొంత మెరుగైనది. ఈ పాకంలో ఏలకుల పొడి, పచ్చకర్పూరం కలిపితే రుచికరంగా ఉంటుంది. రంగురసాయనాలు కలపొద్దు. మైదా కన్నా గోధుమపిండి, మొక్కజొన్న పిండి, రాగిపిండి, పండ్ల గుజ్జు కలిపి తయారు చేసిన జిలేబీలు ఆరోగ్యకరమైనవి! జిలేబీలు తిన్నాక వేడి నీళ్లు తాగితే తేలికగా అరుగుతుంది. ఇమ్మర్తి, జిలేబీగా పేరు, రూపం మారినా, రుచి మాత్రం మన వారసత్వ సంపదకు మధురమైన గుర్తుగా నిలిచిపోయింది. తీపి అనుభూతిని అందించడమే కాదు, శరీరానికి పుష్టిప్రదమైనవి ఈ జిలేబీలు!

**- డా. జి వి పూర్ణచందు, 94401 72642**

### పైనాపిల్ సల్సా...

కావలసిన పదార్థాలు: పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు: టమాటా ముక్కలు- అర కప్పు, కీరా, ఉల్లి, క్యాప్సికమ్ ముక్కలు - అర కప్పు, కొత్తిమీర - రెండు స్పూన్లు, పుదీనా - రెండు స్పూన్లు, మిరియాల పొడి - అర స్పూను, ఉప్పు - అర స్పూను, ఛాట్ మసాలా - అర స్పూను, నిమ్మరసం - రెండు స్పూన్లు.తయారుచేసే విధానం: ఓ వెడల్పాటి గిన్నెలో పైనాపిల్‌తో పాటు అన్ని కూరగాయల ముక్కలు, కొత్తిమీర, పుదీనా, మిరియాల పొడి, ఉప్పు, ఛాట్ మసాలా, నిమ్మ రసం వేసి అన్నీ బాగా కలిపితే పైనాపిల్ సల్సా రెడీ.

### జల్‌జీరాజి

కావలసిన పదార్థాలు: నీళ్లు - ఒకటిన్నర కప్పు, చింతపండు(వేడి నీళ్లలో నానబెట్టిన) - స్పూను, పుదీనా - అర కప్పు, జీలకర్ర - ఒకటిన్నర స్పూను, సోంపు - స్పూను, మిరియాలు - అర స్పూను, ఇంగువ - చిటికెడు, ఆమ్‌చూర్ - స్పూను, ఛాట్ మసాలా - స్పూను, యాలకులు - ఒకటి, బూందీ - రెండు స్పూన్లు, ఉప్పు - తగినంత. తయారుచేసే విధానం: పుదీనా ఆకుల్ని బాగా కడిగి, నానబెట్టిన చింతపండు నీళ్లతో పాటు గ్రైండర్‌లో వేయాలి. సోంపు గింజలు, మిరియాలు, జీలకర్ర, యాలకులు జతచేయాలి. ఇంకా ఆమ్‌చూర్, ఛాట్ మసాలా, ఇంగువ, ఉప్పు కూడా వేసి గ్రైండర్‌లో చట్నీలా చేసుకోవాలి. ఈ జల్‌జీరా చట్నీని ఓ గిన్నెలోకి తీసుకుని ఇందులో 1.5 కప్పుల నీళ్లని కలపాలి. ఓసారి రుచి చూసి ఉప్పు తక్కువగా ఉంటే కలుపుకోవాలి. చిక్కగా అనిపిస్తే మరికొన్ని నీళ్లని కలపొచ్చు. ఈ జల్‌జీరాను గాజు గ్లాసుల్లో పోసుకుని పైన కాస్త బూందీ, పుదీనా ఆకులు అలంకరిస్తే సరి. బూందీని ముందుగా నీళ్లలో నానబెట్టి నీటిని పిండేసి కూడా జల్‌జీరాలో కలుపుకోవచ్చు.వెయ్యేళ్లనాటి ఖండ లడ్డూ..

# వెయ్యేళ్లనాటి ఖండ లడ్డూ..

క్రీ.శ. 1025లో, పశ్చిమ చాళుక్య ప్రభువు రెండవ జయసింహ కోరికపై 'లోకోపకార' అనే తొలి విశ్వవిజ్ఞానకోశాన్ని చావుండరాయ అనే కవి కన్నడంలో రచించాడు. ఇదే సమయంలో తూర్పు చాళుక్య ప్రభువు రాజరాజనరేంద్రుడి కోరిక మీద పావులూరి మల్లన గణితశాస్త్ర గ్రంథం సారగణిత సంగ్రహం వెలువరించాడు. సరిగ్గా వెయ్యేళ్లక్రితం దక్షిణాదిలో ప్రాంతీయ భాషల్లో వెలువడిన తొలి వైజ్ఞానిక గ్రంథాలివి. లోకోపకారం కోసం పోటీపడ్డ ఇద్దరు ప్రభువుల విజ్ఞానోపాసనకు ఇదే నిదర్శనం! సంస్కృతంలో అప్పటివరకు నలుడి 'పాక దర్పణం' మాత్రమే ప్రామాణిక గ్రంథంగా ఉండగా, లోకోపకారంలోని సూపశాస్త్ర అధ్యాయం అనేక విస్తృతమైన వివరాలను అందించింది. 1950లో హెచ్. శేషయ్య కన్నడ టీకతో లోకోపకారాన్ని ప్రచురించగా, 2006లో ఏషియన్ అగ్రి ఫౌండేషన్ తరఫున వాల్మీకి శ్రీనివాస అయ్యంగార్ దీని ఆంగ్ల అనువాదాన్ని తెచ్చారు. లోకోపకార గ్రంథంలో రోజువారీ ఆహార ధాన్యంగా బార్లీని వాడుకునే కొన్ని ఉపాయా లను వివరించాడు. బార్లీ ఇంగ్లీషు పదం. మన వాళ్లు యవధాన్యం అనేవారు. బార్లీ, ఓట్స్ ఒకే కుటుంబానికి చెందినవి. సమాన గుణధర్మాలు కలిగినా మనవి కాబట్టి, బార్లీ మనకి ఎక్కువ హితవుగా ఉంటుంది. బార్లీతో వివిధ వంటకాల గురించి చావుండరాయ వివరిచాడు: బార్లీ పిండి: పాలను చిక్కగా మరిగించి, కడిగి శుభ్రపరచిన బార్లీని అందులో ఒక రాత్రంతా నాననివ్వాలి. మర్నాడు ఆ బార్లీని ఎండబెట్టి మెత్తగా పిండి పట్టుకుంటే బియ్యప్పిండి గోధుమపిండికి బదులుగా కూర, పులుసుల్లో చిక్కదనం కోసం వాడుకోవచ్చు. బార్లీ లడ్డూ: ఇలా తయారు చేసిన బార్లీ పిండిలో కుంకుమపువ్వు, ఏలకుల పొడి, చక్కెర కలిపి, నెయ్యి వేసి తయారుచేసిన లడ్డూలు అమితంగా చలవనిస్తాయి. తక్షణ శక్తి దాయకాలు. లివర్ని, మూత్రపిండాల్ని శక్తిమంతం చేస్తాయి. బార్లీ పాయసం: ఈ బార్లీ పిండిని పాలలో ఉడికించి కుంకుమపువ్వు, ఏలకులపొడి, పచ్చకర్పూరం, వగైరా కలిపి కాచిన పాయసం అమిత బలకరం. చలవచేస్తుంది. వేసవిలో వడదెబ్బ కొట్టకుండా ఉంటుంది. బార్లీ హల్వా: పాలలో తగినంత చక్కెర పానకం కలిపి సగం మిగిలేంతదాకా మరిగించి పైన చెప్పిన బార్లీ పిండిని కలిపి ఉడికించాలి. నెయ్యి కొద్దికొద్దిగా పోస్తూ ఈ మొత్తం ముద్దగా గట్టిపడేవరకూ కలుపుతూ ఉడికిస్తే బార్లీ హల్వా సిద్ధం. కుంకుమపువ్వు, ఏలకులపొడి, డ్రై నట్స్, డ్రై ఫ్రూట్స్ వగైరా కలుపుకోవచ్చు. మైదాతో వండిన హల్వాకన్నా ఎన్నో రెట్లు పోషకవిలువలు కలిగినది. ఆరోగ్యకరమైంది కూడా! ఖండ లడ్డూ: పైన చెప్పిన బార్లీ హల్వాలో ఖర్జూరం, తియ్యరేగుపండు లేదా ద్రాక్ష లాంటి పండ్ల గుజ్జు కలిపి, కుంకుమ పువ్వు, దాల్చినచెక్క, బిరియానీ ఆకు, పచ్చకర్పూరం లాంటివి రుచికొద్దీ కలుపుకుని ఉండలు కట్టుకొని పంచదార పొడిలో పొర్లిస్తే దాన్ని ఖండలడ్డూ అంటారని లోకోపకార పేర్కొంది. బార్లీ అప్పాలు: పైన చెప్పిన బార్లీ హల్వాని ఉండలు కట్టి వేళ్లతో గుండ్రంగా, మందంగా వత్తి నేతిలో వేగించినవి బార్లీ అప్పాలు. ఇంకా... పైన చెప్పిన బార్లీ పిండిని ఉడికిం చిన జావలో ఉప్పు నిమ్మరసం కలిపి తాగితే వడదెబ్బ నుండి బైటపడతారు. గోరువెచ్చని పాలలో ఈ పిండిని తగినంత కలిపి తోడు పెట్టి చిలికిన మజ్జిగ మంచి ప్రోబయాటిక్, ప్రీబయాటిక్ ఆహారం. ఉదయాన్నే చిలికి తాగితే మంచిది. విరేచనకారి కూడా! బార్లీలో ప్రొటీన్లు, క్యాల్షియం, ఐరన్,ఫాస్ఫరస్, జింక్ ఉన్నాయి. అధిక ఆహారపీచు (డయటరీ ఫైబర్) ఉంది. షుగర్, స్థూలకాయం సమస్యలకు బార్లీయే ప్రత్యామ్నాయం. కడుపులో మంట, విరేచనబద్ధత, వడదెబ్బ నివారించడంలో సహాయపడుతుంది. చావుండరాయ సూచించిన విధంగా, పాలలో నానబెట్టి ఎండబెట్టి పొడి చేసే బియ్యం, గోధుమ పిండికి ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. కావలసిన పదార్థాలు: గడ్డ కట్టిన చల్లని పాలు - రెండు కప్పులు, జీడిపప్పు ముక్కలు - రెండు స్పూన్లు, అరటిపండు ముక్కలు - రెండు కప్పులు, చక్కెర - రెండు స్పూన్లు, మాల్ట్ పౌడరు - రెండు స్పూన్లు. తయారుచేసే విధానం: అరటిపండు ముక్కలు, కాస్త జీడిపప్పు పలుకులు, మాల్ట్ పౌడర్ వేసి మిక్సీలో తిప్పాలి. ఆ తరవాత గడ్డకట్టిన పాలనూ చేర్చి మూడు నిమిషాలు మిక్సీ తిప్పి గ్లాసుల్లో పోసుకుని పైన మిగిలిన మాల్ట్ పౌడర్, జీడిపప్పు పలుకులతో అలంకరిస్తే షార్జా షేక్ రెడీ.

### మ్యాంగో మస్తానీ

కావలసిన పదార్థాలు: పెద్ద మామిడిపళ్లు - 3, చల్లని పాలు - ఒకటిన్నర కప్పు, చక్కెర - మూడు స్పూన్లు, పిస్తా పలుకులు - ఆరు, జీడిపప్పు పలుకలు - ఆరు, బాదం పలుకులు - ఆరు, వెనీలా ఐస్‌క్రీమ్ - ఏడు స్కూప్‌లు. తయారుచేసే విధానం: మామిడిపండు ముక్కలు, చక్కెర, పాలను బ్లెండర్ జార్‌లో తిప్పుకోవాలి. పొడవాటి గాజు గ్లాసుల్లో ఈ జ్యూస్‌ని వేసి పైన ఒక్కో ఐస్‌క్రీమ్ స్కూప్, డ్రైఫ్రూట్స్, మిగిలిన మామిడి పండు ముక్కలూ వేస్తే మ్యాంగో మస్తానీ తయారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710